
మనం
ఖమ్మం-కొత్తగూడెం
మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16

అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం



వివరాలు 2లో..

ఇంటింటికీ తాగునీరు



- అందనున్న 'మిషన్ భగీరథ' ఫలాలు
- తీరనున్న దాహార్తి
- రూ.3389 కోట్లతో పనులు
- 3 సెగ్మెంట్లుగా పనులు విభజన
- పాలేరు, వైరాలో ట్రయల్‌రన్ విజయవంతం

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్: ఈ ఏడాది మిషన్ భగీరథ పథకం ఫలాలు జిల్లా వాసులకు అందనున్నాయి. పాలేరు, వైరా నియోజకవర్గాల్లో తాజాగా నిర్వహించిన ట్రయల్ రన్‌లు విజయవంతం అయ్యాయి. దీంతో 2018లో జిల్లా దాహార్తి తీరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పథకం పనులను పూర్తి చేయడానికి అధికారులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు.
ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాల్లో 4,75,238 జిల్లాలో 4.75 లక్షల కుటుంబాల ఇండ్లకు నల్లా ద్వారా మంచి నీరు అందించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పనులను ప్రారంభించింది. ఈ పనులను పాలేరు, వైరా, గోదావరి సెగ్మెంటులుగా విభజించి చేస్తున్నారు. మొత్తం 3389 కోట్లను వెచ్చిస్తున్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి 6 మండలాలతో పాటు ఖమ్మం కార్పొరేషన్‌కు, వైరా రిజర్వాయర్ నుండి 11 మండలాలు

– మిగతా 2 పేజిలో..

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

వివరాలు 2లో

కలక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జీసీసీ మేనేజర్లు

వివరాలు 2లో

నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో అందరి ఆశయాలు నెరవేరాలి

పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

వివరాలు 14లో

పార్టీ కార్యాలయం దేవాలయం లాంటిది



- సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం
- ప్రారంభ సభలో మంత్రి తుమ్మల
- పాల్గొన్న ఉమ్మడి జిల్లాల పార్టీనేతలు

ఖమ్మం ప్రతినిధి జనవరి 1, మనం న్యూస్; ఖమ్మం జిల్లాలో తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. పార్టీ కార్యాలయం దేవాలయం లాంటిదని ఇక్కడ నుండే ప్రభుత్వ పథకాల అమలను ప్రజల్లోకి తీసుక వెల్లేలా చర్యలు చెపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బేగ్ అధ్యక్షత వహించారు. ముందుగా ఉదయం 10.గంటలకు మంత్రి తుమ్మల

– మిగతా 2 పేజిలో..

బ్రిడ్జీని ప్రారంభించిన ఎమ్మెల్యే



బ్రిడ్జీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు, జనవరి 1, మనం న్యూస్: మణుగూరు మండలం సమితిసింగారం పంచాయితీ పరిధిలో ప్రధాన రహదారిపై 2.60 కోట్ల వ్యయంతో నిర్మించిన కొడిపుంజుల వాగు వంతెనను సోమవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాగు వంతెన క్రుంగిపోవడంతో

– మిగతా 2 పేజిలో..

బ్రిడ్జీని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మొదటిపేజీ తరువాయి

రాకపోకలకు అంతరాయం కలుగుతుందని నూతన వంతెన కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరగానే ఆయన నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రిడ్జీ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేసినందుకు ఆర్‌బీ అధికారులను కాంట్రాక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రక్కనే ఉన్న మరో బ్రిడ్జీ నిర్మాణాన్ని కుడా త్వరగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బచ్చల భారతి, ఎఎంసీ చెర్మెన్ సూరపాక విజయనిర్మల, మండల అధ్యక్షులు ముత్యంబాబు, పట్టణ అధ్యక్షులు వలసాల వెంటకరామారావు, కుర్రి నాగేశ్వరరావు, కుంజా నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, దొబ్బల వెంకటప్పయ్య, మాదాది రాజేష్ , పెద్ద నాగకృష్ణ, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జీసీసీ మేనేజర్లు



కల్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు శుభాకాంక్షలు తెలుపుతున్న జీసీసీ మేనేజర్లు

దమ్మపేట జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సరం లో భద్రాద్రి కొత్తగూడెం ప్రజానీకం సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు భద్రాచలం డివిజన్ జిసిసి మేనేజర్లు. ఆదివారం తన కార్యాలయంలో పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి వారికి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరారు. తెలంగాణా ప్రభుత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని కోరారు. కల్టర్ ను కలిసిన వారిలో దమ్మపేట, ఇల్లందు, మణుగూరు,పాల్వంచ, భద్రాచలం, మేనేజర్లు పానుగంటి సత్యనారాయణ గౌడ్, కూచిపూడి సతీష్ కుమార్ చౌదరి, రామానుజయ్య, బి.బాలాజీ, గుగులోతు శంకర్ నాయక్ లతో పాటుగా డి యం.కుంజా వాణీ ఉన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రస్వామి వారి నిత్యకళ్యాణం



భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకళ్యాణం భద్రాచలం రాముల వారి కోవెలలో బేడా మండపంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను బేడా మండపానికి మేళతాళాలతో తీసుకువచ్చి కళ్యాణం జరిగిపించారు. నిత్యకళ్యాణంలో భాగంగా సహస్రనామార్చన జరిపించి, క్షేత్రమహాత్యాన్ని భక్తులకు తెలియజేసారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యావహనము జరిపించి ప్రవర పఠించారు. అమ్మవారికి యోక్త్రధారణ, కంఖనధారణ, స్వామివారికి యజ్ఞోపవీతధారణ అత్యంత రమణీయంగా జరపబడింది. కన్యాదానం జరిపించి మహాసంకల్పం, మంగళాష్టకములు పఠించారు. మేళతాళాలతో భక్తులు తన్మయత్వంతో ఓలలాడుమండగా జీలకర్రబెల్లంపెట్టి మాంగళ్యధారణ క్రతువు అత్యంత వైభవోపేతంగా జరిపించారు. తదనంతరం అక్షతారోహణ, బ్రహ్మబంధం, మంగళహారతి, మహాదాశిర్వచనం జరిపించి కళ్యాణక్రతువు ముగించారు. వరుస సెలవులు కావాటంతో ఆపై నూతన సంవత్సరం అవ్వతంతో రామాలయం భక్తులతో కిటకిటలాడింది.

నిత్యకళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు



వైరా వద్ద నిర్మించిన ఇన్‌టెక్ వెల్



పూసూరు వద్ద ఇన్‌టెక్ వెల్

మొదటిపేజీ తరువాయి

ఒక మున్సిపాలిటీకి, గోదావరి నుండి 3 మండలాలు, ఒక మున్సిపాలిటీకి మంచినీటి సరఫరా చేసేందుకు పనులు ప్రారంభించారు. పాలేరు ప్రాజెక్టుకు 638 కోట్లు, వైరాకు 730 కోట్లు కేటాయించారు. ఇంట్రా విలేజ్ ప్రోగ్రాం (అంతర్గత పైపులైన్లు) కింద గ్రామాల్లో పైప్‌లైన్లు, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి రూ.573 కోట్లు మంజూరయ్యాయి. ఖమ్మం జిల్లాలో 519, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 752 హైలెవల్ ట్యాంకులు నిర్మితమవుతున్నాయి. గోదావరి సెగ్మెంట్ కింద 1826 గ్రామాలకు తాగునీరు అందివ్వాల్సి ఉండగా.. పూసూరు, అశ్వాపురం మండలం తొగ్గూడెం రథం గుట్ట వద్ద నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు జోరందుకున్నాయి. పర్ణశాల వద్ద మరో నీటి శుద్ధి కేంద్రం నిర్మిస్తున్నారు. 1605 పాత ట్యాంక్‌లను విని యోగిస్తున్నారు. రెండు జిల్లాల్లో 4,75,238 నల్లా కనెక్షన్లకు గాను 27 వేల కనెక్షన్లు ఇచ్చారు. మొత్తం 21 సబ్ స్టేషన్లకు గాను 19 సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తయింది. ప్రతి ఇంటికి సురక్షిత నీటిని ప్రతి రోజూ రెండు సార్లు అందించేందుకు పనులు జరుగుతున్నాయి. పరిశ్రమలకు వంద లీటర్లు, గ్రామాల్లో కుటుంబానికి 135 లీటర్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్ పరిధిలో కుటుంబానికి 150 లీటర్ల మంచినీటిని రోజుకు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. 31 చోట్ల జాతీయ రహదారి క్రాసింగ్‌లు అవసరం కాగా ఇప్పటి వరకు 30 వరకు అనుమతులు లభించాయి. రైల్వేకు సంబంధించి 37 క్రాసింగ్ లకు 29 వచ్చాయి. అడవులకు సంబంధించి 21 అనుమతులకు 19 అనుమతులు లభించాయి. మొత్తానికి ప్రతి ఇంటికీ మంచినీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని జిల్లా వాసులకు 2018 సంవత్సరం అందించనుంది.

పార్టీ కార్యాలయం దేవాలయం లాంటిది







మొదటిపేజీ తరువాయి

రిబ్బన కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ప్రారంభ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆయన మట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలను సారం ప్రభుత్వం పథకాలను సక్రమంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో తీసుకెళ్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ స్కిమ్ అనేది ముఖ్యమంత్రి తీసుకున్న తీరు అద్భుతమైందని ఆయన కొనియాడారు. ప్రజల్లో నమ్మకాన్ని కొల్పోకుండా ప్రతి పథకం అమలుకై కార్యకర్తలు ముందుండి పనిచేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిదులందరూ సీనియర్ నాయకుల సలహాలు తీసకుని పార్టీ అభివృద్దికోసం పాటు పడాలన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాను రోల్ మోడల్‌గా తీసుకొని రాష్ట్రం నాయకత్వం పనిచేసేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఖమ్మం అభివృద్ధి కై తాను కట్టుబడి ఉంటానని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతం చేసుకోవటానికి జిల్లా కార్యాలయం ఎంతగానో దొహద పడుతుందన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ భూమిక పోషించిన ఉద్యమాకారులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, కొత్తగూడెం భద్రాద్రి ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్, కొరం కనకయ్య, తాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారయణ, పల్లా రాజేశ్వరరెడ్డి, చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎసీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నగర మేయర్ పాపాలాల్, నగర అధ్యక్షులు కమర్తపు మురళి, డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, గ్రందలయ చైర్మన్ ఖమర్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలు ఖమ్మం ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను ఎంఎల్‌ఏ పువ్వాడ అజయ్‌కుమార్ కట్ చేశారు. నూతన సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. మెరుగైన పరిపాలన అందించాలనే తపనతో మరింత సమయాన్ని వెచ్చించి ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంఎల్‌ఏ వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో డిఇఓ వాసంతి, తహశీల్దార్లు శ్రీలత, తిరుమలాచారి, ఎంపిడిఓలు సిహెచ్ శ్రీనివాస్, ఏలూరి శ్రీనివాసరావు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ మదన్‌సింగ్, ఏసిపిలు గణేష్, నరేష్‌రెడ్డి, సిఐలు నాగేంద్రాచారి, రమేష్, రాజిరెడ్డి, అంజలి, తిరుపతిరెడ్డి, ఎస్ఐలు కృష్ణ, శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ, డిఇ ధనుంజయ్, టిఎన్‌జిఓ అధ్యక్షుడు రామయ్య, మున్సిపల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఏలకు బ్రహ్మకుమారీలు శుభాకాంక్షలు

ప్రజాహిత బ్రహ్మకుమారీలు ఎంఎల్‌ఏ పువ్వాడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తన క్యాంప్ కార్యాలయంలో శుభాభివందనాలు తెలిపారు. బ్రహ్మకుమారీలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

గుంటి మల్లన్న దేవాలయాన్ని దర్శించుకున్న ఎంఎల్‌ఏ

నగరంలోని త్రీటౌన్‌లో ఉన్న శ్రీశ్రీ గుంటిమల్లేశ్వర స్వామి దేవాలయాన్ని ఎంఎల్‌ఏ పువ్వాడ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన పాకశాల, అన్నదాన షెడు నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నామ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ : హైదరాబాద్‌లోని నామ నాగేశ్వర రావు నివాసంలో నామ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యు లు నామ నాగేశ్వరరావు 2018 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నామ సేవా సమితి సభ్యులు నామ నాగేశ్వరరావుకు పుష్ప గు చ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నామ మాట్లాడుతూ నామ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్కత్తులో కూడా తమ నామ ముత్తయ్య మెమో రియల్ ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయటంతో పాటు అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్య క్ర మంలో నామ సేవా సమితి అధ్యక్షులు పాల్వంచ రాజేష్, ప్రధాన కార్యదర్శి చీకటి రాంబాబు, నాయకులు పగడాల రవి, నక్కాని శ్రీనివాస్, ఉప్పు ముర శీకృష్ణ, వేల్పుల రామకృష్ణ, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

కల్లూరు రూరల్ జనవరి 1, మనం న్యూస్ : మండలంలోని ఆర్‌సిఎం చర్చి పెద్దకోరుకొండిలో నూతన సంవత్సరం సందర్భంగా మత గురువులు రాజేంద్రప్రసాద్, థామస్, జోజనప్ప సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం పురవీధుల్లో మేరిమాతను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, ఉపదేశకులు, భక్తులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ : ఈ రోజు 17వ డివిజన్ కమిటీ హాల్‌లో కార్పొరేటర్ పి.నీరజ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తాటికొండ పుల్లయ్య, అధ్యక్షులు దేశరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అనుగోజు శ్రీనివాసరావు, కోశాధికారి దొంతోజు రామకృష్ణాచారి, గౌరవ సలహాదారులు కొత్తపల్లి మల్లాచారి, శ్రీలం సత్యం, కొమరగిరి రామాచారి, అన్నదేవర వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

హోలీట్రీనిటీ చర్చిలో ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న సెనమ్‌రాజు

ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ : ఖమ్మంలోని సిఎస్ఐ హోలీ ట్రినిటి చర్చిలో ఆదివారం రాత్రి విశ్వాస ప్రార్థనలు జరిపారు. ఆరాధన మినిస్ట్రీస్ చైర్మన్, గ్రూపు చైర్మన్ రెవ.సెనమ్ రాజు, కార్యదర్శి జిఎం జార్జిపాల్, కోశాధికారి బి.జయరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018లో అందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.మరియ, జ్యోతి, సండే స్కూల్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుకు టీ మాస్ ఉద్యమం



సమావేశంలో మాట్లాడుతున్న బి.వెంకట్

ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ : సమాజంలో అట్టడుగు వర్గాలుగా ఉన్న వ్యవసాయ కార్మికులైన దళితుల, గిరిజనుల, బలహీన, మైనార్టీ వర్గాలకు చిన్న, సన్నకారు రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు టి.మాస్ ఆధ్వర్యంలో జనవరిలో ఉద్యమించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి.వెంకట్ పేర్కొన్నారు. జనవరి 2 నుండి 10 వరకు గ్రామసభలు, సర్వేలు, జనవరి 11, 12 తేదీల్లో సమస్యల వారీగా ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం, జనవరి 16 నుండి 19 వరకు మండల కేంద్రాల్లో దీక్షలు, 22న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖమ్మంలో వ్యకాస రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో వెంకట్ మాట్లాడారు. దళితులకు మూడెకరాల సాగు భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మైనార్టీలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు, కెజి టు పీజి దాకా ఉచిత విద్య, కాంట్రాక్ట్ ఉద్యోగుల పర్మినెంట్ వాగ్దానాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకండా దాటవేస్తోందన్నారు. గిరిజనులు తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూముల నుండి ఖాళీ చేయిస్తోందని, ఉపాధి హామీలో మేట్లను తొలగిస్తూ, కూలి బకాయిలు ఇవ్వకుండా తొక్కిపట్టిందన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోగా ఎకరాకు 4 వేలు పట్టా రైతులకిస్తామని అనడం దుర్మార్గమని అన్నారు. హక్కుల కోసం ఉద్యమించే వారిపై పీడీ యాక్ట్ ద్వారా కేసులను బనాయించి నిర్బంధంను ప్రయోగిస్తుందన్నారు. దళిత, గిరిజనులపై ఆర్ఎస్ఎస్, బిజెపి దాడులు చేస్తున్నా నోరు విప్పడం లేదన్నారు. ప్రజాతంత్ర హక్కుల రక్షణకు, ఎన్నికల హామీల అమలుకు జరిగే టి.మాస్ ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, బత్తుల లెనిన్, వెంకటేశ్వర్లు, కనకయ్య, కె.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడి చిత్ర పటానికి ముస్లింల క్షీరాభిషేకం



మోడీ చిత్రపటం వద్ద క్షీరాభిషేకం చేస్తున్న ముస్లింలు

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్;ట్రిపుల్ తలాక్ వంటి దురాచారం నుండి తమను కాపాడటానికి వచ్చిన అపద్బాంధవుడు నరేంద్రమోడి అని, ఆయనకు శిరస్సు వంచి పాధాభివందనం చేస్తున్నామని, ఆనందభాష్పాలు నిండిన కళ్ళతో ముస్లిం మహిళలు అన్నారు, ఆదివారం భాజాపా సత్తుపల్లి నియోజక వర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముస్లీం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని మోడి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు , ఈ సం దర్భముగా వారు మాట్లాడుతూ పురుషాధిక్య ప్రపంచంలో అనేక అగచాట్లు గురవుతున్న ముస్లీం మహీళలు పట్ల అపాద్బాంధవుడిలా వచ్చా డని పార్లమెంట్‌లో ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టి ,ముస్లీం మహిళల జీవీతాలలో వెలుగులు నింపారని మా అందరి ఆశిస్సులు ,మా పెద్దన్న య్య లాంటి మోడికి ఉంటాయ్యని అన్నారు భవిష్యత్‌లో మరిన్ని చర్యలు తీసుకుని ముస్లీం మహిళలు జీవన స్థితిగతులు మెరుగుపడాటానికి మోడి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు జిల్లా మైనారిటి మోర్చా ఉపాధ్యక్షుడు షేక్.రహమ్‌తుల్లా,ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసం పూడి రవీంద్ర,జిల్లా ఆర్యదర్శి నాయుడు రాఘవరావు, మట్లాడుతూ మన ప్రియతమ ప్రదాని మోడి తిసుకున్న చారిత్రాత్మకమైన,సాహసోపేతమైన నిర్ణయం వల్లన కోట్లాది మంది ముస్లీం మహిళలు మోములో ఆనందం తాండ విస్తుందని బాజాపా కులం మత దర్గ విబేదాలకు అతీతంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి ఈ బిల్లు ఇన్నాళ్ళు ముస్లీంలను ఓటు బ్యాంకుగా వాడుకున్న పార్టీలకు చెంపపెట్టులాంటిదని రాబోయో రోజు లలో భహుభార్యత్వం వంటి మరికొన్ని ధురాచారాలపై కూడా మోడీ గారు దృష్టి సారిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు భుక్యా.శ్యాంసుంధర్ నాయక్,మండల అద్యక్షులు సుధర్శన్,మిశ్రా,ప్రదాన కార్యదర్శి పాలకొల్లు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బండారు వెంకటేశ్వర్లు,పట్టణ ప్రదాన కార్యద ర్శి జోన్నలగడ్డ నరేష్,సాయిచంద్ర,ముస్లీం సోదరిసోదరమణులు,షేక్ జాని బీ,ఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

పౌరసమితి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ : ఖమ్మం పౌర సమితి కేంద్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్ కేక్ కట్ చేశారు. పులిపాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పౌరసమితి వ్యవస్థాపక సభ్యులైన వివి అప్పారావు, వజినేపల్లి శ్రీనివాసరావు, కె.మాస్ అధ్యక్షులు వివి సుబ్బారావు, మహిళా నాయకురాళ్లు పద్మజారెడ్డి, తన్నీరు శోభ, కళా రెడ్డి, టిఎస్ఎవిఇఎస్ఎస్ కన్వీనర్ కె.మృత్యుంజయరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ 1989లో ప్రారంభమైన పౌరసమితి పట్టణ సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేసిందన్నారు. దీని వల్ల దానవాయిగూడెం పార్కు, తోపుడు బండ్ల వారికి కిరోసిన్ పంపిణీ జరిగిందన్నారు. జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పౌరసమితి కో ఆర్డినేటర్ షేక్ ఖాసీం, బి.సతీష్, ఎస్‌కె మదార్, ఎస్‌కె పాషా, ఎండి రియాసల్, గఫూర్, సలీం, నోముల వెంకటేశ్వరరావు, గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, పోలా హరినాద్, దిలీప్ చౌదరి, వెంకట్, శ్రీనివాస చంద్రశేఖర్, బోర్లె వెంకటేశ్వరరావు, చలపాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

చర్చిలలో స్వీట్స్ పంపిణీ

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్ : సోమవారం పట్టణ పరిదిలోని పలు చర్చిలలో బిసి సంఘం అద్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ అద్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేసారు ఈ సందర్భముగా బిసి సంఘం అద్యక్షుడు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా,ఆర్దికంగా అన్ని రంగాలలో నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్ర మంలో మూకర నాగేశ్వర రావు ,సాలి వేణు ,నాయుడు శ్రీను,మరీదు శ్రీను, బలుసుపాటి క్రిష్ణ,విలాసారపు మహేశ్వరరావు,మోతే సుధాకర్,పంతంగి నాగేశ్వ రరావు, మారేష్‌రావు,అర్వపల్లి సతీష్,మరీదు ప్రసాద్, పంతంగి కేశవు లు తదితరులు పాల్గోన్నారు.



స్వీట్లు పంపిణీ చేసి శ్రీనివాస్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేసిన కల్లూరు ఎసిపి భల్లా రాజేష్

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్;సత్తుపల్లి రింగ్ సెంటర్లో సత్తుపల్లి పట్టణ పోలీస్,సత్తుపల్లి ప్రింట్ యరియు ఎలక్ట్రానిక్ మీడియా అద్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కల్లూరు ఎసిపి భల్లా రాజేష్ పాల్గొని కేక్ కట్ చేసి కొత్త సంవత్సరాని స్వాగతించారు ఈ కార్యక్రమానికి సత్తుపల్లి సిఐ వెంకటనర్సయ్య,సిఐ ప్రమోటి వసంత్‌కుమార్‌లు పాల్గొని పట్టన ప్రజలకు నూతన సవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా సొసైటీ అద్యక్షుడు ఖాధర్,సొసైటీ సభ్యులు షైబుద్దిన్ ,సురేష్, శ్రీకాంత్, గురవయ్య,ఎలక్ట్రానిక్ మీడియా నుండి శ్రీదర్,జైకిసాన్ రామారావు(బివి రామ్స్ ,మహన్యూస్ శ్రీను,స్టూడియో ఎన్ .ఆర్విఆర్,టీవి 5.రామకృష్ణ,6టీవి.గద్దల శ్రీను,స్నేహటీవి అయ్యప్ప, విశాలాంధ్ర రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ



స్వీట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కల్లూరు రూరల్ జనవరి 1, మనం న్యూస్ : ఎమ్మెల్యే సండ్ర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన స్వీట్స్‌ను టీడీపీ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. కల్లూరులో దైవ శ్వరూపి, నారాయణపురంలో ఇండిపెండెంట్ చర్చ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటంనేని వెంకటేస్వరరావు, బైర్ల కాంతారావు, కొరకొప్పు ప్రసాద్, వలసాల వెంకట్రామయ్య, కుంచాలా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పాల్వంచ, జనవరి 1, మనంన్యూస్: పాల్వంచ పట్టణానికి చెందిన భక్తులెన, గత సంవత్సరం క్యాలెండర్ ముద్రించి ఇచ్చిన దాతలైన గిరిష్ ముక్తేవి, కిరణ్ లు 2018 సంవత్సర నూతన క్యాలెండర్‌లను ముద్రించి ఇచ్చిన వాటిని కొత్తగూడెం శాసనసభ్యులు జలగం వెంకట్రావ్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యానిర్వహణాధికారి శ్రీనివాసరావు, ధర్మకర్తలి మండల అధ్యక్షులు కోడిబాలశౌరి, ధర్మకర్తలు మేఘ శాంతమ్మ, కొత్త వెంకటరెడ్డి, చారుగుండ్ల రమేష్, ఆరుద్ర సత్యనారాయణ, చంద్ర శేఖర్, రాజమల్లు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వనమా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



కొత్తగూడెం, జనవరి 1, మనం న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా కొత్తగూడెం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీమంత్రి వన మాను కలసి వేడుకలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, మిఠాయిలు పం చారు, 2018సం॥లో ప్రజలందరికి శుభాలు కలుగాలని వనమా దేవుడిని ప్రార్థించారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాడాలని ప్రార్థించారు. వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, అభిమాను లు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు వనమాను పూలమాలలతో సత్కరించి వన మా నాయకత్వం వర్థిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ రజాక్, గిడ్ల పరం జ్యోతిరావు, మంగిలాల్, కాసుల ఉమరాణి, కాసుల వెంకట్, బత్తుల వీరయ్య, జక్కుల సీతయ్య, బొందుగుల శ్రీధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత, మహిళా సమస్యలపై దృష్టి కేంద్రీకరణ

సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ
నూతన సంవత్సర వేడుకల్లో సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నేలకొండపల్లి జనవరి 1, మనం న్యూస్ : రానున్న రోజుల్లో జిల్లాలో యువత, మహిళలు ఎదరుర్కోంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక రావెళ్ళ భవనంలో పార్టీ పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం పేరుతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంచుతూ, శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో యువత తమ విలువైన జీవితాలు, ప్రతిభను కోల్పోతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపద్యంలో పార్టీ ఆద్వర్యంలో ప్రతి గ్రామంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్‌లు, సభలు నిర్వహించి చైతన్యవంతం చేస్తామన్నారు. కార్పొరేట్ వైద్యం పేరుతో కొన్ని ప్రయివేటు ఆసుపత్రులు సామాన్య, మద్య తరగతి ప్రజలను నుండి పెద్ద ఎత్తున దోపిడి చేస్తున్నారన్నారు. కార్పొరేట్ శక్తుల దోపిడీని అరికట్టి పేదలకు కొంత ఉపసమనం కలిగించేలా పార్టీ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాలలో ప్రజలెదుర్కోంటున్న అనేక సమస్యలపై యువత, మహిళలను బాగా స్వాములను చేసి సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి ప్రజలకు మరింత చేరువ కావడం ద్వారా పార్టీని పటిష్టం చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత బూర్జువ పార్టీలకు, ప్రభుత్వాలకు ప్రత్యాన్మాయ వేదికను ఏర్పాటు చేసి రానున్న ఎన్నికలు, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. అందులో భాగంగా నేటి నుండి టి మాస్ ఆద్వర్యంలో గ్రామ కమిటీల ఏర్పాటు, సమస్యల అద్యయనం, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళనలను నిర్వహిస్తామన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న రంగంలో రాణించేందుకు లక్ష్యం చేరుకునేలా, ఆశయం సాధిం చుకునేలా అవసరమైన ముందస్తు ప్రణాళికతో బాద్యతాయుతంగా వ్యవహరించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచేలా ముందుకు సాగాలని కోరుతూ నూతన సంవత్సర శుభాకాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, నాయకులు బంకా మల్లయ్య, టి విష్ణు, మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ళ సుదర్శన్‌రావు, కొల్లి రాధాక్రిష్ణమూర్తి, సిరికొండ ఉమా మహేశ్వరీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్యా క్రిష్ణ, బెల్లం లక్ష్మీ, ఆదినా రాయణ, ఎడ్ల తిరుపతిరావు, కేవిచారీ, వెంకటయ్య, మహిముద్, మహేశ్వర శంకర్, లక్ష్మీ, శ్రీదేవి, పగిడికత్తుల వల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టి.మాస్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న యర్రా శ్రీకాంత్

ఖమ్మం జనవరి 1, మనం న్యూస్ :

టి.మాస్ ఖమ్మం త్రీటౌన్ కమిటీ ఆధ్వర్యంలో బోస్ సెంటర్‌లో సోమవారం నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టి.మాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలంటే జనాభా ప్రాతిపదికన ఉత్పత్తిలో వాట అందినప్పుడే సాధ్యమవుతుందన్నారు. రాజ్యాధికార వర్గ స్వభావంలో మార్పు వచ్చేందుకు అన్ని వర్గాలూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టి.మాస్ జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీటౌన్ కమిటీ కార్యదర్శి టి.లింగయ్య, టిమాస్ నాయకులు బండారు యాకయ్య, వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్‌కె బాబు, బండారు వీరబాబు, యర్రా గోపి, ఎస్‌కె హిమామ్, ఎస్‌కె ఖాసీం, శీలం వీరబాబు, పత్తిపాక నాగసులోచన, రంగు హనుమంతచారి, మద్ది శ్రీను, బి.పాపారావు, వీరన్న, మేకల శ్రీనివాసరావు, పి.మస్తాన్, ఎస్.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా పెద్దమ్మగుడికి భక్తుల తాకిడి



పాల్వంచ, జనవరి 1, మనంన్యూస్: నూతన సంవత్సర సందర్భంగా సోమవారం శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)కు సుదూర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే భక్తులరద్దీ ప్రారంభమైనది. జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సర సందర్భంగా ఉదయం అశ్వరావుపేట శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి శేషవస్త్ర ప్రసాదం ఇవ్వ డమైనది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

బీఎంఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ



వేంసూరు జనవరి 1, మనం న్యూస్ : బిఎంఆర్ మెమోరియల్ ఫౌం డేషన్ రూపొందించి 2018 క్యాలెండర్‌ను మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. తొలుత కాంగ్రెస్ కార్యాలయాన్ని సం భాని ప్రారంభించారు. అనంతరం రేజర్ల గ్రామానికి చెందిన భీమిరెడ్డి సుబ్బారెడ్డి తన తండ్రి భీమిరెడ్డి మదనమోహన్‌రెడ్డి పేరు మీదుగా ప్రారం భించిన బిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను సంభాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గద్దల రాములు, రాంబాబు రెడ్డి, పరెడ్ల సత్యనారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, మల్లెల్లి శ్రీను, ఖలీల్ రెహ్మాన్, ఉడతనేని అప్పారావు, సత్తుపల్లి ఖాదర్ ఆలీ, దుర్గాప్రసాద్, శివ, నాగుల్‌మీరా, కోటమర్తి సురేష్, రావుల పుల్లారావు, ముద్దం సత్యనారాయణ, మందపాటి చిన్న మాదవరెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రధాన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



కొత్తగూడెం, జనవరి 1, మ నం న్యూ స్:సిం గరేణి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడు కలలో సంస్థ డైరక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ భాస్కర్ రావు, డైరక్టర్ ఆపరేషన్స్, చంద్రశేఖర్, డైరెక్టర్ ఈఎం.శంకర్ సంయుక్తంగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ మనందరి సమిష్టి కృషితో ఆరోగ్యకరమైన, రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ దీక్షితులు అధ్యక్షతన జరిగిన వేడుకలలో జిఎం పర్సనల్ ఈఈ సెల్ బసవయ్య, జిఎం పర్సనల్ ఆర్‌సి, ఐఆర్ పిఎం ఆనందరావు, జిఎం పర్సనల్ ఎస్‌వో.టూ డైరెక్టర్ పా, మురళీ సాగర్ కుమార్, రాజీవ్ కుమార్ సింగరేణియులు పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న టీఆర్ఎస్



కొత్తగూడెం టౌన్, జనవరి 1, మనంన్యూస్: అధికారం చేపట్టి మూడున్న రేళ్లు గడుస్తున్నా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులతో టీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి సిద్దినేని కర్నకుమార్, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య, డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా రమేష్, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాము, ఏఐడివైవో రాష్ట్ర కార్యదర్శి భరత్, టివివి రాష్ట్ర కార్యదర్శి భరత్, ఎఐఎఫ్డిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ అన్నారు. ఉద్యోగాల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సుయాత్ర సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , కొత్తగూడెం పట్టణానికి చేరుకుంది. యాత్రకు వామపక్ష విద్యార్థి సంఘాలు కొత్తగూడెం పట్టణ పొలిమేరల్లో ఘనస్వాగతం పలికి ప్రధాన సెంటర్లమీదుగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యువజన, విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారన్నారు. లక్షన్నర ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు ఇచ్చినహామిని నేటికి నెరవేర్చకపోగా ఉద్యోగాల హామిని నెరవేర్చాలని అడిగే నిరుద్యోగులపై, సామాజిక సంఘాలపై, ప్రతిపక్షాలపై విమర్శలకు, దాడులకు దిగుతున్నారన్నారు. నీళ్లు నిధులు, నియామకాలంటూ ప్రధానంగా సాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు అగ్రభాగాన నిలబడి పోరాడి తెలంగాణ సాధించుకున్నారని, విద్యార్థి, యువజనుల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఉద్యోగాలను పూర్తి స్థాయిలో భర్తీ చేయడంలో విఫలం చెందిందని విమర్శించారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం లక్షన్నర ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చారించారు. టిజెఏసి జిల్లా కన్వీనర్ మల్లెల రామనాథం, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఛార్వాక యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుశెట్టి రాహుల్, లిక్కిబాలరాజు, పృధ్వీ, మారపాక రమేష్, జలిల్, బాలకృష్ణ, బోస్, నాగరాజు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



తకొత్తగూడెం టౌన్, జనవరి 1, మనంన్యూస్: పాలన ముగింపు కావ స్తున్నా పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి గ్రామంలో ఇనుముల నర్సింహారావు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరాయి పాలకులు గ్రామాలను నిర్లక్ష్యం చేశారని పదే పదే విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం స్వపరిపాలనలో చేసిందేమిటని ప్రశ్నించారు. మూడున్నరేళ్లు గడుస్తున్నా గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కనీస సౌకర్యాలకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నప్పటికి పట్టించుకునే నాదుడే కరువయ్యాడన్నారు. స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అనాదిగా పేదలు సాగుచేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కుని రోడ్డు పాలు చేస్తున్నా రన్నారు. లక్షన్నర ఉద్యోగాల హామీ అమలు చేయాలని, డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం అందరికి వర్తింప చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, నాయకులు బత్తుల సురేష్, ఇనుముల రాజు, శ్రీనివాస్, చంటి, భద్రం, భూలక్ష్మీ, పోషయ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా పోరాడితే ఏదైన సాధించవచ్చు

పాల్వంచ, జనవరి 1, మనంన్యూస్: సమిష్టిగా పోరాడితే ఎదైన సాధించవచ్చని జనవరి 1నాడు బాహుజనుల బానిసత్వ విముక్తి దినంగా ఈ సంవత్సరం జరుపుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కొమ్మువరపు ఆదాం పిలుపునిచ్చారు. సోమవారం తెల్లవారుజామున మున్సిపాలిటి కాంట్రాక్టు అనుబంద సంఘం ఆధ్వర్యంలో బానిసత్వ సంకెళ్లు తెంచుకున్న దినంగా కేక్ను పట్టణ కార్యదర్శి ఆదాం కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనాలో 111818లో బహుజనులపై బ్రిటిష్ వాళ్లు పిష్వాలపై చేయి కోసం ప్రయత్నిస్తున్నారు. పిష్వా రాజ్యంలో నీచమైన బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని వేల సంవత్సరాల బానిసత్వ సంకెళ్లను తెంచుకొనడానికి ప్రతినమన మహర్ సైనిక దళం బ్రిటిష్ వారికి చెందిన 200 ఏళ్ల బానిసత్వంపై ఆత్మగౌరవ విజయోత్సవదినం సకల జనులకు విముక్తి దిన శుభాకాంక్షలు తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు కూడా బ్రిటిష్ పరిపాలనని మరిపిస్తుందని. మున్సిపాలిటి కార్మికులకు కనీసవేతన చట్టాన్ని అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు నారపోగు రామయ్య, గంగవరపు వెంకన్న, మడుగుల ప్రసాద్, ముత్తమ్మ, రమేష్ తదితరులు పాల్గోన్నారు.



నేడు పౌర్ణమిచండీహోమం

పాల్వంచ, జనవరి 1, మనంన్యూస్: ప్రతి మాసము పౌర్ణమి రోజున దేవస్థాన యాగశాలలో నిర్వహించే చండీహెమం మంగళవారం ఉదయం 9గం॥ల నుండి ప్రారంభమగును ఈ హెంలో పాల్గొన్న వారికి కార్యసిద్ధి, ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలు చేకూరును కావున ఇందులో పాల్గొల్సిన భక్తులు ఉదయం 9గం॥లకు రాగలరని పెద్దమ్మతల్లి దేవస్థాన కమిటి వారు తెలిపారు.

వాణిజ్య బ్యాంకులకు ఏ మాత్రం తీసిపోనివిధంగా సహకార సేవలు

వి.వెంకటాయపాలెంలో మైక్రో ఏటిఎం ప్రారంభం

రఘునాధపాలెం జనవరి 1, మనం న్యూస్ : వాణిజ్య బ్యాంకులకు ఏ మాత్రం తీసిపోని విధంగా సహకార బ్యాంకు సేవలను అందిస్తున్నట్లు డిసిసిబి బ్యాంక్ ఏబీ మార్గ్ బ్రాంచి మేనేజర్ సత్యానారాయణరెడ్డి తెలిపారు. సోమవారం రఘునాధపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం సహకార సొసైటీ కేంద్రంలో బ్యాంకు సేవలను మరింతగా అందుబాటులో తెచ్చేందుకు మైక్రో ఏటిఎంను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డిసిసిబి పాలకవర్గ ఏర్పాటుకు ముందు డిసిసిబి బ్యాంకు తీవ్ర నష్టాల్లో ఉన్నట్లు ఆయన తెలిపారు. డిసిసిబి చైర్మన్గా మువ్వా విజయ్బాబు బాధ్యతలు చేపట్టిన తరువాత బ్యాంకు లాభాల్లోకి చేరిందని ఆయన అన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కేసిఆర్ చేపడుతున్న పథకాలకు మంచి ఆదరణ లభిస్తుందని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ పథకం ద్వారా కేవలం వి.వెంకటాయపాలెం సొసైటీలోనే రూ. 5.30 కోట్ల రూపాయలు డబ్బు రూపంలో బ్యాంకుకు చేరిం దన్నారు. దీంతో రైతుల అప్పులన్నీ పూర్తిగా మాఫీ అవ్వడంతో పాటు రైతులకు బ్యాంకు ద్వారా ఎంతో లబ్ది చేకూరిందన్నారు. బ్యాంకుల ద్వారా ఒక్క రూపాయి వడ్డీతో రుణాలు అందించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం మైక్రో ఏటిఎం ఏ విధంగా పనిచేస్తుందో సంఘం సభ్యులకు ఆయన వివరించారు. తరువాత సొసైటీ చైర్మన్ రావెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం సంఘం సభ్యులు బ్యాంకు అభివృద్దిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రావూరి సైదుబాబు, తాతా వెంకటేశ్వర్లు, భారతమ్మ, వైస్ ఎంపీపీ యరగర్ల పద్మ, సూపర్వైజర్ రామకృష్ణ, కార్పోరేటర్ చేతుల నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు ఆవులు కోదండరాములు, 7వ డివిజన్ పార్టీ అధ్యక్షులు సంక్రాంతి నాగేశ్వరరావు, జంగాల శ్రీను, పత్తిపాటి వెంకటేశ్వర్లు, మొర్రిమేకల కోటయ్య, సొసైటీ సిఇఓ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వైరా జనవరి 1, మనం న్యూస్ : స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. సందర్భంగా ఆ విద్యా సంస్థల కరస్పాడెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ నూతన సంవత్సరం లో తను అనుకున్నా లక్షాలను చేరేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని అయన కోరారు.అనంతరం విద్యాసంస్థల నూతన సంవత్సర క్యాలెండర్ను అవిష్కరించి కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలతో అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యా సంస్థల డైరక్టర్ సునీత రవికుమార్ ,సంయోగిత, జెవివి నాయకులు బి రామకృష్ణ, అధ్యాపకులు కృష్ణారావు, రామకృష్ణ, కృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ పై చర్యలు తీసుకోవాలి



కొత్తగూడెం, జనవరి 1, మనంన్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిడిపి పార్టీ జిల్లా ఆధ్యక్షులు కోనేరు సత్యానారాయణ(చిన్ని) జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియచేశారు. జిల్లాలోని ప్రజలందరు ఆయురారోగ్యలతో, సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని కోరారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ వ్యవహార శైలి నూతన జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన కొత్తగూడెం పట్టణం అభివృద్ధికి ఆటంకంగా మారడాని కమీషనర్ పూర్తిగా అవినితిమయమైనాడని అన్నారు. కొత్తగూడెం ప్రజలు భయంధళోన మధ్య కాలం వెల్లబు చ్చుతున్నారని తెలిపారు. 40,50సంవత్సరాలుగా కొత్తగూడెం పట్టణంలో జీవిస్తున్న వారికి ఇప్పటికి క్రమబద్ధీకరణ పట్టాలు పూర్తి స్థాయిలో అందించిన దాఖాలలు లేవని అన్నారు. అధికార పార్టీ టిఆర్ఎస్ ప్రభుత్వం తో చేయి కలిపిన కమిషనర్ ఖాళి జాగా కనిపిస్తే మున్సిపాలిటికి సంబంధించిందని బోర్డు ఏర్పాటు చేసి స్థల యాజమానుల వద్ద డబ్బులు తీసుకొని తొలగిస్తున్నాడని ఆతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇటువంటి అవినితి పరుడుకి వత్తాసు పలకటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇటివల స్థానిక వ్యాపారి భూములను లాక్కోని నానా ఇబ్బందులకు గురి చేసిన ఆరోపణలు అనేకం ఉన్నాయని అన్నారు. కమిషనర్‌కు మెమో ఇచ్చిన గానీ ఎమ్మెల్యే సహాయ సహాకారలతో తనకు అడ్డులేదన్నట్లుగా రెచ్చి పోతున్నాడని మున్సిపల్ కార్మికులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ప్రతి నెల కార్మికుల వద్ద కమీషన్ తీసుకుంటున్నాడని లేదంటే వారి జీతం రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. కిన్నెరసాని పనులలో కోటి పదిలక్షల రూపాయల పనులకు పది శాతం కమిషన్ తీసుకున్నాడని ఆరోపించారు. మున్సిపల్ పాలక వర్గ సభ్యులకు అందవల్సిన గౌరవవేతనం కూడా అందకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అన్నారు. తనకు ఎవరైతే లంచాలు ఇస్తారో వారిని కార్మికులుగా నియమిస్తు లంచాలు ఇవ్వనివారిని పనుల నుండి తొలగిస్తు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాడని అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటిలో పారిశుద్ధ వ్యవస్థ పూర్తి స్థాయిలో కుంటుపడిపోయిందని మున్సిపాలిటి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఒంటరి మహిళ ఫించన్ దరఖాస్తు కొసం వచ్చిన వారిని లైగింకంగా వేదించాడనే విమర్శలు సైతం ఉందన్నారు. మున్సి పాలిటిలో కాంట్రాక్టు పనులు చేసిన కాంట్రాక్టర్లు కమిషనర్‌కు కమిషన్ ఇవ్వకపోతే బిల్లులు మంజూరు చేయకుండా నిలిపివేస్తున్నాడని అన్నారు. ఇప్పటికే కొత్తగూడెం లోని వ్యాపారస్థులు, ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి కమిషనర్‌ను తక్షణమే నియోజకవర్గం నుండి బదిలి చేసి జ్యూడిషియల్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని పార్టీలను కలుపుకొని ఆంధోళన ఉధృతం చేస్తామని తెలిపారు.మిగిలిన క్రమబద్దికరణ పట్టాలను వెంటనే అందించాలని డిమాండ్‌చేశారు. కమిషనర్ పై కలెక్టర్‌ను, ముఖ్యమంత్రి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్‌ను కలసి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రావి రాంబాబు, చుంచుపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ కృష్ణ, కంచర్ల గోపాలక్రిష్ణ, జోగు రమాదేవి, ముద్రగడ వంశి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనజాగరణ



వైరా జనవరి 1, మనం న్యూస్ :వైరా బోడేపూడి భవన్ అవరణంలో డివైఎఫ్ఐ, పిఎన్‌యం, ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీల అధ్వర్యంలో జనజా గరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయ కులు కొంగర సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ జనజాగరణ కార్యక్రమంలో విద్యార్ధులు ఉత్సహంతో పలు రకాల జానపధ, దేశభక్తి గేయాలకు నృత్యాలు చేశారు, పిఎన్‌యం కళాకారుడు చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, విప్పలమడక సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, వారు పాడిన పాటలతో శ్రోతలను ఆకట్టు కున్నాయి. అంతేకాకుండా వైరా వాణి వివేకనంద విద్యార్ధులు గ్రూపు డ్యాన్సులతో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి.వివిద గ్రామాల నుండి కళాకా రులు పాటలతో జానపద గేయాలు ప్రగతీశీల భావాల గేయాలుతో నూతన సంవత్సర వేడుకులు ఘనంగా జరిగాయి. అనంతరం వైరా పట్టణ సిపిఐ (యం) సినియర్ నాయకులు దూళిపాళ వెంకటేశ్వరరావు, చేతుల మీదుగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు



భూక్యా వీరభద్రం,జిల్లా కమిటి సభ్యులు బొంతు రాంబాబు, యంపిపి బొంతు సమత, టౌన్ సిపిఐ(యం) కార్యదర్శి సుంకర సుధాకర్,తోట నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి చిత్తారి మురళీ, జియంపిఎస్ మండల కార్యదర్శి గుమ్మా నరసింహరావు, ఐద్వా టౌన్ కార్యదర్శి జి రజిత, మాడపాటి మల్లిఖార్జున్‌రావు,పైడిపల్లి సాంబశివరావు కర్నాటి హనుమంతరావు, మలెల్లంపాటి ప్రసాద్, జి మోహన్‌రావు, వాణి విద్యాలయం ప్రిన్సిపాల్ చుండూరి వాణి, డ్యాన్స్ మాస్టర్ వేల్పుల కిరణ్, అమరనేని కృష్ణ, బందెల పౌలు, నారికొండ అమరేందర్ , న్యాయ నిర్ణేతలుగా మందడపు రామారావు,శర్మ వ్యవహరించారు.

పిఆర్‌టియు ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



కల్లూరు రూరల్ జనవరి 1, మనం న్యూస్ ః మండలంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమకి పాఠశాల ఆవరణంలో నూతన సంవత్సర క్యాలెం డర్, డైరీలు, ప్యాకెట్ డైరీలను సోమవారం ఆవిష్కరించారు. పాకాల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు చలపతిరావు, ఎంఇఓ కాకర్ల రంగారావు మాట్లాడుతూ జాబిశెట్టి హాస్పటల్ వైద్యు లు గౌతమ్, చైర్మన్ జాబిశెట్టి శ్రీనివాస్ పిఆర్‌టియు వారికి బ్యాగులు వితరణ చేసినట్లు తలెఇపారు. పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన జాబిశెట్టి యాజమాన్యం మండలంలోని ఉపాధ్యాయులకు రీయంబర్స్‌మెంట్ ద్వారా వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాబిశెట్టి శ్రీనివాస్, జాబిశెట్టి గౌతమ్, సిలివేరు కృష్ణారావు, జిల్లా బాధ్యులు బోబోలు శ్రీనవాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడిగా కట్ల రంగారావు



వైరా రూరల్ జనవరి 1, మనం న్యూస్ ః ఖమ్మం జిల్లా కాంగ్రెష్ పార్టీ టాస్క్‌ఫోర్స్ త్రీసభ్య కమిటిలో వైరాకు చెందిన టిపిసిసి అధికార ప్రతినిధి కట్ల రంగారావు, నియమిస్తూ ఎఐసిసి కార్యదర్శి తెలంగాణ కాంగ్రెష్ పార్టీ ఇంచార్జ్ ఆర్‌సి కుంతియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వైరాలో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెష్ కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించి పాత సెంటర్ నందు కేక్ కట్ చేసి కార్యకర్తలు స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం కట్ల రంగారావు మాట్లాడుతూ వైరా నియోజవర్గ స్థాయిలో కాంగ్రెష్ పార్టీని లోపేతం చేయటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి కిరణ్, నంద్రు నాగరాజు, కట్ల నాగరాజు, రేచర్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం
(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం
(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

కామేపల్లిలో కోలాహలంగా న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి డిసెంబర్15, మనం న్యూస్ : అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ముందడుగు వేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కామేపల్లి జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరాం నాయక్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోత్ నరసింహనాయక్‌లు అన్నారు.సోమవారం కామేపల్లిలో కోలాహలంగా నిర్వహించిన న్యూఇయర్ వేడుకలలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను నూతన సంవత్సరం సందర్భంగా కామేపల్లి జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరాంనాయక్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ నరసింహనాయక్‌లు ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఆదర్శ వంతమైన సిఎం కెసిఆర్ అని అన్నారు.నిరంతర ప్రక్రియలో భాగంగా కోన్ని పథకాలను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నెం.1 జిల్లాగా నిలిచేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు అహర్షశలు కృషి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను రూపొందించడంలో మనకు మనమే సాటి అన్నారు. అంగన్‌వాడీ విద్యా వాలంటీర్లు,ఆశా వర్కర్లు,విఆర్ఎలు,రెగార్డులు వంటి చిన్న,చిన్న ఉద్యోగులకు వేతనాలను పెంచి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న రాష్ట్రంగా జిఎస్‌టి సర్వేలో వెల్లడైందన్నారు. రాబోయే కాలంలో రైతులకు సమాఖ్యలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవానికి న్యాయం ఇది సిఎం కెసిఆర్ సంకల్పం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్ష నేరవేర్చేలా ప్రభుత్వ పాలన కోనసాగుతుందని,సంక్షేమాన్ని గత ప్రభుత్వాల కంటే 10రెట్లు పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. ప్రతి పేదవానికి న్యాయం చేయాలనే సంకల్పంతో సిఎం కెసిఆర్ ఉన్నారని అదే ఆలోచనతో ప్రబుత్వ పాలన కోనసాగిస్తున్నారని ఇందులో భాగంగానే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం కెసిఆర్ నూటికి నూరుశాతం సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ప్రజా సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధేయ్యమని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్ని వేల కోట్ల రూపాయాలనైనా ఖర్చు చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్దంగా ఉన్నారని తెలిపారు.పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు ఎస్‌కె ఫత్తే అహ్మద్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాయల ఉపేందర్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ నరసింహనాయక్,జిల్లా పార్టీ నేత ఎస్‌కె ఫత్తేఅహ్మద్,మండల నేతలు కొనకంచి శంకర్,ఏపూరి పాపారావు,ముత్తెబోయిన రాంమూర్తి,అజ్మీరా రాజునాయక్,తాటిపల్లి నరసింహరావు,కోలా వెంకటేశ్వరావు,రాయల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మధిర సిఐ చొరవతో ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు



మధిర, డిసెంబర్ 31, మనం న్యూస్ ః నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మధిర సిఐ సిహెచ్. శ్రీధర్ ముందు చూపుతో తీసుకున్న ప్రత్యేక చర్యలు వలన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మధిర సర్కిల్ పరిదిలోని ఎర్రుపాలెం, బోనకల్, మధిర రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్ల పరిదిలో ఆయన ముందుగానే పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందలు లేకుండా మైకులు ద్వారా ముందుస్తుగానే జాగ్రత్తల గురించి తెలియజేశారు. రాత్రి 9 గంటలకే మధ్యం షాపులు మూయించి, మధ్యం సేవించి వాహనములు నడపకుండా పోలీసులు పలు చర్యలు తీసుకోవడంతో రాత్రి సమయంలో మధిర సర్కిల్ పరిదిలో ఎటువంటి ప్రమా దములు జరగలేదు. పోలీసులు కూడా రాత్రి సమయంలో రోడ్లపైకి వచ్చిన వారికి పలు సూచనలు చేస్తూ ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో నూతన సంవత్సర వేడుకల్లో మధిర సర్కిల్ పరిదిలో ఎటువంటి అవా ంచనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీస్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ముందుచూపుతో పలు చర్యలు తీసుకోవడం వల్లనే ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సంతోషంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారని మధిర సిఐ సిహెచ్. శ్రీధర్ 'మనం'కు తెలుపుతూ నూతన సంవత్సరంలో ఆనందంగా జీవించాలని ఆయన కోరారు.

పేదలకు దుస్తుల పంపిణీ



కామేపల్లి డిసెంబర్22,మనం న్యూస్ : పవిత్రమైన జీవితాన్ని ఏ విధంగా జీవించాలని దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును మానవ రూపం ధరించి కన్య గర్భం ద్వారా జన్మించాడని తెలిపారు. సోమవారం ముచ్చర్ల ఇమ్మానియేల్ చర్చిలో నిర్వహించిన న్యూఇయర్ వేడుకలలో పాస్టర్ జాన్‌ఎబినేజర్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులందరు ప్రేమ పూర్వకంగా,శాంతియుతంగా జీవించాలని,దేవుడు ప్రపొభోధించాడని అన్నారు. ప్రేమ,శాంతి,సోదర భావాని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు.క్రీస్తు చూపిన బాట ఆదర్శనీయమని అన్నారు. లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవళి మనుగడకు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అప్పుడే భూలోకం మొత్తం సుఖసంతోషాలతో జీవిస్తారని అన్నారు.నూతన సంవత్సర పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలన్నారు.అన్ని వర్గాల ప్రజలు కలిసి,మెలిసి జీవించడం,శాంతియుత మార్గంలో నడవాలన్నారు.అనంతరం 30మంది పేదలకు దుస్తులను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్‌లూ సీ,సంఘ స్తులు,రోశమ్మ,నాగరత్నమ్మ ,ముత్తమ్మ,రవి ,జోసఫ్ తదితరులు పాల్గోన్నారు.

పీఆర్‌టీయు క్యాలెండర్ల ఆవిష్కరణ

మధిర, జనవరి 1, మనం న్యూస్ ః నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని పిఆర్‌టియు మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘ క్యాలెండర్లు, డైరీలు, ప్యాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్‌ను ఎంఇవో వై. ప్రభాకర్, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావులు కట్‌చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్. రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపడంలో కూడా ముందుంటుందన్నారు. నూతనం సంవత్సరంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదీలు, నియామకాలు జరుగుతాయని, 398 నోషనల్ ఇంక్రిమెంట్లు తదితర సమస్యలను పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధాయులందరికీ ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర భాధ్యులు ఎల్. మోహన్‌రెడ్డి, బి. వెంకటేశ్వరరావు, డి. వెంకటేశ్వరరావు, బూసా కోటేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఆర్. బ్రహ్మారెడ్డి,మండల బాధ్యులు కొమ్ము శ్రీనివాసరావు, కె. జయరాజు, పిఆర్‌టియు నాయకులు షేక్ మధార్, తూమాటి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ



మధిర, జనవరి 1, మనం న్యూస్ ః నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మండల పరిదిలోని కృష్ణాపురం గ్రామంలోని పేద మహిళలకు చీరెలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చదువులు తక్కువ ఫీజులతో అందిస్తు న్నామన్నారు. దీంతో పాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలను కూడా చేపడుతున్నామన్నారు. భరత్ విద్యా సంస్థలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పేదలకు చీరెలను అందజేయడం ఆనందగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని శీలం వెంకటరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్యామ్, ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, రవీంద్రారెడ్డి, శ్రీను భరత్ విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం శివాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



ఎర్రుపాలెం జనవరి 1, మనం న్యూస్ ః మండలంలని వెంకటాపురం శివాలయంలో నూతన సంవత్స్రరం సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయస్వామి భజన బృందం వారిచే హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు భక్తులకు చక్కెర, పొంగళి, పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస శాస్త్రి, కమిటీ సభ్యులు యరమల శేషిరెడ్డి, వేములు వెంకటేశ్వరావు, వెన్నపూస కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, కర్నాటి సుధాకర్‌రెడ్డి, బూసిపల్లి కృష్ణారెడ్డి, సీతారామిరెడ్డి, సిహెచ్ యలమందయ్య, భజనబృందం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి వైరా మండలంలో ప్రచార జాతా

వైరా రూరల్ జనవరి 1, మనం న్యూస్ : నేటి నుండి తెలంగాణ సామాజీక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ సమాజంలో నూటికి 93శాతం మందిగా ఉన్నా ఎస్‌సి, ఎస్‌టి ,బీసీ, మైనార్టీల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా టీ మాస్ ఫోరం పిలుపులో భాగంగా ఈనెల 2తేది నుండి 10తేది వరకు వైరా మండలం ఉన్నా అన్ని గ్రామాలలో ప్రజల ఎదర్కునే సమస్యలపై అధ్యయనం చేసి టిమాస్ గ్రామ కమీటిలను ఏర్పాటు చేసి ప్రజల ఎదుర్కునే సమస్యల పై దశలవారిగా పోరాటాలు రూపకల్పనకు వైరా టీమాస్ పోరం సిద్ధమైయ్యిందని టిమాస్ ఫోరం వైరా మండల నాయకలు తోట నాగేశ్వరరావు పేర్కొన్నారు.మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆయన మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో బీసి సబ్‌ప్లాన్ నాయకులు బుంగా కృష్ణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి కారుమంచి జయరావు, వ్యకాస నాయకులు కారుమంచి మల్లయ్య, ఐద్వా నాయకులు కారుమంచి వజ్రమ్మ,పున్నమ్మ, సుందరమ్మ, వెంకటరమణ, మరియమ్మ, దావీదు ఏసోబు, ప్రభాకర్, శాంతయ్య, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు

పిఆర్‌టియు క్యాలెండర్ల ఆవిష్కరణ



మధిర, జనవరి 1, మనం న్యూస్ ః నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని పిఆర్‌టియు మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘ క్యాలెండర్లు, డైరీలు, ప్యాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్‌ను ఎంఇవో వై. ప్రభాకర్, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావులు కట్‌చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్. రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపడంలో కూడా ముందుంటుందన్నారు. నూతనం సంవత్సరంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదీలు, నియామకాలు జరుగుతాయని, 398 నోషనల్ ఇంక్రిమెంట్లు తదితర సమస్యలను పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధాయులందరికీ ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర భాధ్యులు ఎల్. మోహన్‌రెడ్డి, బి. వెంకటేశ్వరరావు, డి. వెంకటేశ్వరరావు, బూసా కోటేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఆర్. బ్రహ్మారెడ్డి,మండల బాధ్యులు కొమ్ము శ్రీనివాసరావు, కె. జయరాజు, పిఆర్‌టియు నాయకులు షేక్ మధార్, తూమాటి కృష్ణారెడ్డి, ఎల్. అప్పారావు, శాంతబాబు, లక్ష్మీరాజ్యం, గుల్జార్‌ఖజ, రామారావు, జమీర్, శర్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు







ఖమ్మం జనవరి 01, మనం న్యూస్; ఖమ్మం నగరంలో 2018 సందర్భంగా న్యూఇయర్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ప్రజలు అధికారులు,ప్రజాప్రతినిధులు పోలీస్ క్యాంపు కార్యాలయంలో సిపి తఫ్సీర్ ఇక్బాల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత క్యాంపు కార్యాలయంలో ఆమె కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సందర్భంగా పలువురు నాయకులు అధికారులు మర్యాధపుర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం నాయకులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ డియస్‌లోకేష్ ,పోలీస్ కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్, జిల్లా ఫారెస్టు అధికారి, అడిషనల్ డీసిపి కొల్లు సురేష్ కుమార్, ఖమ్మం కార్పోరేషన్ కమీషనర్ సందీప్ కుమార్ ఝా, జెడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,డిసిసిబి ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ మదన్ సింగ్, జిల్లా బిజెపి అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్, జిల్లా కేంద్ర సహకార ఉద్యోగుల సంఘం నాయకులు, టియన్‌జివోస్ జిల్లా నాయకులు, ఐసిడియస్ పిడి వరలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్‌జేసి కృష్ణ తదితర నగర టిఆర్‌యస్ పార్టీ నాయకులు,మంత్రి తుమ్మలకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు









జిడిపిపల్లిలో డ్రైయినేజీ లేక ఇక్కట్లు

రహదారిపై నిలిచిపోతున్న నీరు

కల్లూరు రూరల్ జనవరి 1, మనం న్యూస్ : కల్లూరు మండలంలోని కల్లూరు నుండి మధిర వెళ్లే రహదారిపై ఉన్న జిడిపిపల్లిలో డ్రైయినేజీ వ్యవస్థ లేదు. దీంతో అవసరాలకు వాడుకునే నీరు రోడ్డుపైనే నిలుస్తోంది. దీని వల్ల రహదారి అంచులు దెబ్బతింటున్నాయి. రాబోయే కాలంలో పూర్తిగా రోడ్డు లేచిపోయే అవకాశముంది. గతంలో గ్రామం పక్కనున్న వాచ్యానాయక్ తండాలో డ్రైయినేజీ లేకపోవడం వల్ల వర్షాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఎంతో కాలంగా ఆ గ్రామాన్ని పట్టించుకోని అధికారులు రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చివరకు ప్రజల ఫిర్యాదు మేరకు అధికారులకు డ్రయినేజీ సౌకర్యం కల్పించి రోడ్డును బాగు చేశారు. ప్రస్తుతం ఆ సమస్యలాగానే జిడిబి పల్లి లోనూ అదే పరిస్థితి నెలకొంది. వెంటనే డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామ రైతు సమన్వయ కమిటీ సభ్యులు సంగం రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని పోచారంలో సహకార గోడౌన్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి తుమ్మల దృష్టికి రామకృష్ణ తీసుకెళ్లారు. ఉన్నతాధికారులు దృష్టిపెట్టి గ్రామంలో డ్రయినేజీ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

వైబిపల్లి రోడ్‌లో పగిలిన పైపులైన్

కల్లూరు మండల పరిధిలో గల లింగాల నుండి కొత్త ఎర్రబోయినపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుపై ఆర్‌డబ్ల్యూఎస్ పైపులైన్ పగిలిపోవడం వల్ల పైపుల నుంచి నీరు పైకి వస్తోంది. దీంతో ఆ నీటి తాకిడికి రోడ్డు అంచెలంచెలుగా పాడైపోతోంది. దీని వల్ల రోడ్‌పై గుంతలు ఏర్పడి ఆ రోడ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బంది కలగ వచ్చు. ఎందుకంటే పగటి పూట చూసుకోని పోవచ్చు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సుమారు నెల రోజుల క్రితం నుండి క్రమక్రమంగా రోడ్ పాడై పరిమాణం పెరుగుకుంటూ వస్తోంది. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణరావు



.... మహేందర్‌రెడ్డి

మంగళవారం
2 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోత్సేటుంగ్ 4) చౌఎన్‌లై

2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్

3. కిందివాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే

4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884

5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757

6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి

7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్‌డొనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ

8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య

9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914

10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861

11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు
3) ప్రొద్దుటూరు 4) నంద్యాల

12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోర్‌బందర్

13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
4) పాపినేని శివశంకర్

14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తర్‌సింగ్ 4) కన్హు

15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి

16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కానాట్
4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్

17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13

18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్థన్
4) ఎంఎన్ రాయ్

19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి

20. కిందివాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహజీ - ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ - 1927
3) సూర్యసేన్ - మాస్టర్ దా
4) పైవన్నీ సరైనవే

21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606

22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్థుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్

23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షా ఆలం
3) మహ్మద్ షా
4) రెండో బహదూర్‌షా

24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
4) ఎ.వి. అలెగ్జాండర్

25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్

26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26

27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) ప్రొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్

28. కిందివాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
2) రామకృష్ణ మిషన్ - బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
4) పైవన్నీ సరైనవే

29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యూసీ బెనర్జీ
2) మదన్‌మోహన్ మాలవ్య
3) విఠల్‌బాయ్ పటేల్
4) మహ్మద్ ఇక్బాల్

30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్

31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30

32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం

33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
1) లాలాలజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే

34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913

35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
4) జమ్నాలాల్ బజాజ్

36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా

37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ

38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్కి
2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
4) నికోలోకోంటి

39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
2) జాతీయ సమైక్యత దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం

40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర్ తిలక్
2) మహాదేవ గోవింద రనడే
3) డబ్ల్యూసీ బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ

41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరరావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు

42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సొరాబ్జీ

43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16

44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు

45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944

46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయ విద్యా దినోత్సవం

49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర్ తిలక్
3) లాలాలజపతిరాయ్
4) అరవింద ఘోష్

50. హైదరాబాద్ కంటింజెంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్

51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జూలై 4
2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4

50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకపిళ్లై

51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి

52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్

53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు
2) మామునూర్ జైలు
3) నిజామాబాద్ జైలు
4) చంచల్‌గూడ జైలు

54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్ జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా

55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3;
11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1;
16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4;
21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3;
26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4;
31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4;
36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4;
41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1;
46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4;
51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

బ్రెష్ దివ్యాంగుల పాఠశాలకు బియ్యం, నూతన వస్త్రాల వితరణ

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం పట్టణంలో శాంతి నగర్ కాలనీలో ఉన్న బ్రెష్ దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు భద్రాచల వాసులు రజనీటాప్ రాము నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 5 క్వింటాళ్ళ బియ్యం, నూతన వములు పంపిణి చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపూడి రాము మాట్లాడుతూ కుటుంబ సమేతంగా దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తాళ్ళపూడి రాముని అబినందించారు. తన వంతుగా బ్రెష్ యాజమాన్యానికి రూ. 25,000ను అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైడ్ ఆర్‌బి ఈఈ ఎ రామక్రిష్ణ రూ.5000, జియర్‌మఠం జి వెంకటాచారి రూ.5000, టిఎస్ఆర్‌టిసి డిఎం ఎన్ నర్సింహా రూ.5000, ఐటిసి కాంట్రాక్టర్ టివి చంద్రశేఖర్ రూ.10,000, భగవాన్ స్వీట్స్ అదినేత బి శంకర్ 20కుర్చీలు విరాళంగా ప్రకటించారు. జలగం చంద్రశేఖర్ 2క్వింటాల బియ్యం విరాళంగా ప్రకటించారు. తదనంతరం బ్రెష్ దివ్యాంగుల పాఠశాల యాజమాన్యం కె అనీల్ క్రాంతి దంపతులు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన అతిథులు, దాతలు, రాము కుటుంబ సభ్యులు, అందరికి వారిచ్చిన విరాళాలు సహాయ సహాకారాలు ధన్యవాదాలు తెలియజేశారు.

గడ్డం మహాలక్ష్మి ప్రథమ వర్ధంతి సభ

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం స్థానిక రాజుపేట కాలనీ సెంటర్లో గడ్డం మహాలక్ష్మి ప్రదమ వర్ధంతి సభ నాదెళ్ళ లీలావతి అద్యక్షతన సోమవారం జరిగింది. సిపిఎం నాయకులు మహాలక్ష్మి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఎజె రమేష్ మాట్లాడుతూ గడ్డం మహాలక్ష్మి అదర్శజీవి అని ఆమె ఆశయ సాధనకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు. మహిళ సమస్యలు పరిష్కరించి, పేదరికం లేని సమాజం రావాలని ఆమె కృషి చేసిందన్నారు. ఆమె సిపిఎం పార్టీ పట్ల అమితమైన విశ్వాసంతో పని చేశారని, తమ కుమారుడైన గడ్డం స్వామిని పూర్తి స్థాయి కార్యకర్తగా పార్టీకి అందించానన్నారు. మహిళలకు రక్షణ కల్పించి, వారి హక్కులు కాపాడి ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించడమే మనం ఆమెకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్‌బాబు, డి సీతాలక్ష్మి, యు జ్యోతి, ఐ కొండలరావు, సున్నం గంగ, ఎం ఝాన్సీ, గడ్డం స్వామి, తూర్పు గోదావరి జిల్లా నాయకులు స్వరూప, రామక్రిష్ణ, ధర్మారావు, సుధాకర్,క్రిష్ణార్జున్‌రావు పాల్గొన్నారు.

నడికుడి పంచాయితీలో మద్యం నిషేదం

దుమ్ముగూడెం, జనవరి1, మనం న్యూస్: మండల పరిధిలోని నడికుడి గ్రామంలో సోమవారం పంచాయితీ సర్పంచ్ సోడెరాముడు, గ్రామస్తులు కలిసి సోమవారం గ్రామపంచాయితీ పరిధిలో ఎవరైనా మందు అమ్మితే (గుడుంబా, లిక్కర్) గ్రామతీర్మానం ప్రకారం 20వేల రూపాయిల జరిమానా విధిస్తామన్నారు. మద్యం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వీటిని తాగి అనేక మంది చనిపోతున్నారని వీటని నివారించడానికి ఏకైక మార్గం మందు నిషేధం అని సర్పంచ్ అన్నారు. మధ్యానికి భానిసై యువకులు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మద్యం మత్తులో క్షణికావేశంలో ఘర్షణలకు దిగుతూ పల్లెల్లో ప్రశాంత వాతావరణాన్ని చెడకొడుతున్నారన్నారు. వీటినన్నిటిని పరిశీలించి గ్రామంలో మధ్యం నిషేధించాలని తీర్మానం చేసామన్నారు.

మహిళలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఐద్వా

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం ఐద్వా పట్టణ కమిటి ఆధ్వర్యంలో సోమవారం మహిళలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్స్ పంచారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అద్యక్షురాలు మర్లపాటి రేణుక మాట్లాడుతూ 2017సంవత్సరంలో మహిళలపై హింస, దాడులు బాగా జరిగాయని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, 2018లో ఎటువంటి సమస్యలు లేకుండా మహిళలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో సగ బాగంగా ఉన్న మహిళలకు కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించి, 2018సంవత్సరం మహిళా బిల్లు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ప్రజా పరిపాలనలో మహిళల బాగస్వామ్యం పెంచాలని, మహిళలకు రక్షణ కల్పించి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు నాదెళ్ళ లీలావతి, డి సీతాలక్ష్మి, టౌన్ అద్యక్షురాలు యు జ్యోతి, ఎస్‌కె చోటమ్మ, గుమ్మడి స్వరూప, జి సత్యవతి, పి లక్షికాంత, ఎస్ సీత, కాక రమణ, బి సీతమ్మ దితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాం : సీజీయం



సమావేశంలో మాట్లాడుతున్న సీజీయం చిలుకూరి నర్సింహరావు

మణుగూరు, జనవరి 1, మనం న్యూస్ : మణుగూరు ఏరియా ఏప్రిల్ 2017 నుండి డిసెంబరు 31 వరకు 47 లక్షల 25 వేల 6వందల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉండగా లక్ష్యాన్ని అధిగమించి 48 లక్షల 82 వేల 809 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు మణుగూరు సీజీయం చిలుకూరి నర్సింహరావు తెలిపారు. సోమవారం జీయం ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు వచ్చినందున కార్మికులు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. అధేవిధంగా రవాణాలో మణుగూరు ఏరియా ముందుందని 40 లక్షల టన్నుల బొగ్గును ఇక్కడి నుండి రవాణా చేసామన్నారు. మణుగూరు ఓసీలో ఓబీ వెలికితీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఓబి కాంట్రాక్టర్ల సహకారం సంస్థకు ఎంతో అవసరమాన్నరు. ఓసీ4 విసతరణలో 35 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉండగా వార్షిక ఉత్పత్తి 3.5 మిలియన్ టన్నుల లక్ష్యంతో ఈ సంవత్సరం ఓబీ వెలికితీసేందుకు టెండరు ప్రక్రియ పూరైందని కాంట్రాక్టర్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు . అధేవిధంగా ఓసీ4 గని మూలంగా గాంధీనగర్ వాసులు ఎదుర్కోంటున్న సమస్యలకు త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీయం సురేష్ పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, ప్రాజెక్ట్ ఆఫీసర్ లలిత్‌కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గోన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు



ములకలపల్లి, జనవరి 1 మనం న్యూస్ : ములకలపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు అంబరాన్నంటాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం భక్తులు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని ఆలయాలకు చేరుకుని తమ తమ ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి తమ ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేస్తూ అందులో 2018కి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరం తొలిరోజు ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది. పిల్లలు, యువతీ, యువకులు మిఠాయిలు, చాక్లెట్లను పంచుకోవడంతో పాటు కేక్‌లను కట్‌చేసి ఒకరినొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపి వేడుకలను అంబరాన్నంటించారు. ఈ వేడుకల్లో చిన్నారులు రెట్టించిన ఉత్సాహంతో వేడుకల్లో పాల్గొన్నారు.



అశ్వారావుపేట సిఐగా అబ్బయ్య



సిఐగా భాద్యతలు తీసుకుంటున్న దృశ్యం

అశ్వారావుపేట రూరల్, జనవరి1, మనం న్యూస్ : అశ్వారావుపేట సిఐగా అబ్బయ్య సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ ఇక్కడ సిఐగా పనిచేసిన రవికుమార్ నుండి భాద్యతలు స్వీకరించారు. 2నెలల క్రితం జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా భద్రాచలం ట్రాఫిక్ నుండి అశ్వారావుపేట యస్సైగా వచ్చారు. కొద్దిరోజుల క్రితం జరిగిన సిఐ పదోన్నతల్లో అబ్బయ్యకు పదోన్నతి రావడంతో ఇక్కడే సిఐగా నియమిస్తూ వరంగల్ రేంజ్ ఐజి ఉత్తర్వులు జారీచేసారు. సిఐ అబ్బయ్య గతంతో పనిచేసిన ప్రాంతాల్లో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో ఆయన సమర్దత చెప్పుకోదగ్గది.మ అందరితో కలుపుగోలు తనంగా ఉంటూ సౌమ్యుడనే పేరు తెచ్చుకున్నారు. విధి నిర్వహణలో రాజీపడని మనస్తత్వం, అంకిత భావం కలిగిన వ్యక్తి అవడంతో అశ్వారావుపేట సర్కిల్‌లో నేరాలు, రౌడీయిజం, అసాంఘిక కార్యక్రమాలు తగ్గిపోయే అవకాశం ఉంది. సిఐగా భాద్యతలు తీసుకున్న అనంతరం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, మహిళలపై దాదులను అరికడతామని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా ప్రోత్సహించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ యువత చెడుమార్గంలో పయనించకుండా చూస్తామన్నారు.

రామయ్యకు విరాళాలు

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంనకు నూతన సంవత్సరం సందర్భంగా దాతలు భద్రాచలం వాస్తవ్యులు జి వెంకట సత్యనారాయణ, సాయిలక్ష్మి కుమారి దంపతులు శాశ్వత అన్నదానం నిమిత్తం రూ.51,116 లను ఆలయ ఎఈఓ శ్రావణ్ కుమార్‌కు అందించారు. అలాగే భద్రాచల వాస్తవ్యులు బ్రహ్మదేవర విజయ్ కుమార్, కస్తూరి దంపతులు స్వామి వారికి 3 ఏనుగు బొమ్మలతో సహా 800 గ్రాముల వెండి తాంబూళం పళ్ళెం వితరణగా ఆలయ ఎఈఓ శ్రావణ్ కుమార్‌కు అందించారు.



వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్;వాసవి క్లబ్ నూతన కమిటిని సోమవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎన్నుకున్నారు సత్తుపల్లి గ్రేటర్ వాసవి క్లబ్ కమిటి నూతన అద్యక్షుడిగా సోమిశెట్టి శ్రీదర్,న్యాయవాది, కార్యదర్శిగా పోకూరి కృష్ణప్రసాద్,కోశాదికారిగా మల్లూరి మోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి 2017 అద్యక్షులు కొత్తూరు రాజేశ్వరరావు,సెక్రెటరి మామిడి శ్రీనివాసరావు,మున్సిపల్ వైస్‌చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వాసవి క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంగిశెట్టి జగదీష్,రీజినల్ చైర్మన్ కోత్తూరు కోటేశ్వరరావు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు నడిపల్లి లక్ష్మీనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు,గుండు శ్రీనివాసరావు,సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్వ యువజన సంఘం అద్యక్షులు చిట్లూరి గుప్తా,సన్నీ,వరప్రసాద్, దమ్మపేట పుర ప్రముకులు ధర యుగంధర్,రుద్రాక్షపల్లి వాసవి క్లబ్ బాద్యులు,సత్తుపల్లి వాసవి సభ్యులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గోన్నారు

రబ్బానీ చర్చిలో న్యూయర్ వేడుకలు



వృద్దులకు దుస్తులను పంపిణి చేస్తున్న పాయం

మణుగూరు రూరల్, జనవరి 01, మనం న్యూస్: మణుగూరు మండల పివి కాలనిలో గల రబ్బానీ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పాయం ముఖ్య అతిధిగా విచ్చేసి క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోసాలతో జీవించాలని చర్చిలో ప్రత్యేక ప్రార్దనలు చేసి కేక్ కట్‌చేసారు. అనంతరం వృద్దులకు దుస్తులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యంబాబు, ఆత్మక మిటి డైరెక్టర్ మేడా నాగేశ్వరరావు, టౌన్ కార్యదర్శి పెద్ది నాగకృష్ణ, పల్లపు తిరుమలేష్, గాండ్ల సురేష్, పూజారి సోమయ్య, జోగా సారయ్య, మీరా సాహెబ్, కృష్ణవేణి పాల్గోన్నారు.


పీఆర్‌టీవి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మణుగూరు, జనవరి 01, మనం న్యూస్: మణుగూరు మండలంలోని ఎమ్మల్యే క్యాంపు కార్యాలయలంఓ పీఆర్‌టీవీ 2018 సంవత్సరం క్యాలెండర్‌ను పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌టీవీ సభ్యులందరకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సూరపాక విజయనిర్మల, మణుగూరు పట్టణ కార్యదర్శి పెద్ది నాగకృష్ణ, ఉపాధ్యక్షులు పల్లపు తిరుమలేష్, డీఎస్పీ, సీఐ, ఎస్సై లు పాల్గోన్నారు.

దళిత గిరిజనులకు నిరునద్యోగ భృతి ఇవ్వాలి

దుమ్ముగూడెం, డిసెంబర్ 1, మనం న్యూస్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ములకపాడు సెంటర్ నందు కె రాజు అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ ఆద్యక్షులు గుండు మహేష్ మాట్లాడుతూ ఏజెన్సీలో అనేక మంది దళిత గిరిజన యువకులు చదువు తగిన ఉద్యోగం దొరకక, రోజు వారి కూలీలుగా జీవనాన్ని సాగిస్తున్నారు. అదే విధంగా దళితులకు ఏజెన్సీలో ఉద్యోగం, భూమి మీద హక్కు లేక పోవడం రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందించే విదంగా హక్కులు లేకపోవడం వలన, దళితులను అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వారిని ఉపయోగించుకుంటున్నారని, ప్రభుత్వం ఇస్తున్న రెండు పడకల ఇళ్ళు దళిత గిరిజనులకు ఏ దామాషా ప్రకారం కేటాయిస్తారో అదికారులు చెప్పాలని, దుమ్ముగూడెం మండలంలో డా.బిఆర్ అంబేద్కర్ పేరు మీద 5 ఎకరాల భూమిని కేటాయించి కమ్యూనిటి హాల్ నిర్మించాలని చదువుకున్న నిరుద్యోగులకు ప్రభుత్వం 5000 రూ. నిరుద్యోగ భృతి కల్పించాలని అర్హులైన దళిత గిరిజనులకు కార్పోరేషన్ ద్వా రా షరతులు లేని లోన్ల మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో నిర్మించి సగంలో ఆగి పోయిన ఇందిరమ్మ ఇంటి పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,రియాజ్, శివ, శేఖర్, రాము, జాన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొత్త సంవత్సర సంబరాలు



కేక్ కట్‌చేస్తున్న దృశ్యం

ఆళ్ళపల్లి, డిసెంబర్ 1, మనం: కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వా గతం పలుకుతూ. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నూ తన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎస్సై కుమారస్వామి కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం సిబ్బందికి, గ్రామ స్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన సంవ త్సరంలో అందరూ. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.

శ్రీమంత్‌రెడ్డి ట్రస్టు వారి సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే పాయం



పినపాక జనవరి 01, మనం న్యూస్ : శ్రీమంత్‌రెడ్డి సేవలు అభినందనీయమని పినపాక నియోజికవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఏడూళ్ళబయ్యారం గ్రామ పంచాయితీ, పాతరెడ్డిపాల్లెం గ్రామంలో సోమవారం రోజు శ్రీమంత్‌రెడ్డి వర్ధంతి సభకు ముఖ్య అతిదిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేద విద్యార్ధులను శ్రీమంత్‌రెడ్డి ట్రస్టు విద్యార్ధులను చదివిస్తున్నారని, వారికి అన్ని వేలలా సహాయ సకరాలు అందిస్తున్నారని అన్నారు. నిరుపేద వృద్దులను వారికి అన్ని వేలలా సహాయ సకరాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. వికలాంగులకు అన్ని విదాల ఆదుకొంటున్నారి వారు చేసే సేవలు మరువలేనివని శ్రీమంత్‌రెడ్డి ట్రస్టును ఆదర్శంగా చేసుకొని ప్రతి ఒక్కరు సేవా బావంతో కలిగిఉండాలని అన్నారు. అనంతరం శ్రీమంత్‌రెడ్డి క్యాలండర్‌ను ఆవిష్కరించి, వికలాంగులకు వీల్ చైర్‌ను అందించారు. నిరుపేద వృద్దులకు 10 వేల రూపాయల నగదును అందిచారు. ట్రస్టు ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు ఉడుముల లక్ష్మారెడ్డి, వైస్‌యంపిపి దాట్ల వాసుబాబు, యంపిటిసీలు కొండేరు రాము, గొగ్గల నాగేశ్వరరావు, ఆత్మకమిటి డైరెక్టర్ ముక్కు నాసరెడ్డి, రైతు సంఘం అద్యక్షులు డొడ్డా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వాగబోయిన చందర్‌రావు, గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏడూళ్ళబయ్యారం ఎస్ఐ మండల రాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

మణుగూరు, జనవరి 1, మనం న్యూస్ : ప్రతినెల చివరి ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడే కార్యక్రమాల్లో భాగంగా ఫైన్‌ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీవి కాలనిలోని అంబేద్కర్ పార్క్ నందు ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మణుగూరు సీజీయం చిలుకూరి నర్సింహారవు పాల్గోని మాట్లాడుతూ ఆరోగ్యానికి ప్రశాంత జీవనం ఎంతగానో దోహదపడుతుందని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఒత్తిళ్లను దూరం చేసుకునేందుకు యోగా, ధ్యానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గోనాలని సూచించారు. అనంతరం సేవా అధ్యక్షురాలు ఉమా నర్సింహారావు ప్రసంగిస్త సింగరేణికార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తుందని, వారి కాలక్షేపానికి, వినోదానికి ప్రతి నెల సాంస్కృతిక కార్యక్రమాలు చేప్టడం అభినందనీయమని కార్మిక కుటుంబాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్దుల నృత్యలు కాజీపేట కృష్ణ బృందం ప్రదర్శించిన హాస్య వల్లరి అందరిని అలరించాయి. అనంతరం సాస్కృతిక కార్యక్రమాల్లో పాల్గోన్న వారికి బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీయం సురేష్ పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, డీజీయం సివిల్ సుధాకర్, ఎఎస్వో వెంకటేశ్వర్లు, సర్వే అఫీసర్ నబీ, సెక్యూరిటి ఆఫీసర్ నాగేశ్వరరావు, సంక్షేమ అధికారులు, సేవా సభ్యులు పాల్గోన్నారు.

నర్సాపురం పాఠశాలలో పాదరక్షల పంపిణీ



దుమ్ముగూడెం, డిసెంబర్ 1, మనం న్యూస్: దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవన నిర్మాణదాత సూదిరెడ్డి రామక్రిష్ణ రెడ్డి కుమార్తె శ్రేయారెడ్డి చేతుల మీదుగా విద్యార్దులకు పాదరక్షల పంపిణి జరిగింది. పాఠశాల ప్రదానోపాద్యాయులు బి సుదాకర్ అద్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాచలం రెవిన్యూ డివిజనల్ అధికారి పాల్గొని మాట్లాడుతూ పాఠశాల ఉపాద్యాయుల కృషిని, సూదిరెడ్డి కుటుంబ దాతృత్వాన్ని కొనియాడారు. విద్యార్దులు చక్కగా చదువుకుని ఉన్నత



స్థానంలో ఉండాలని, చదువు చెప్పే ఉపాద్యాయుల పట్ల గౌరవ మర్యాదలతో ఉండాలని, తల్లితండ్రుల ఆశలను ఆశయాలను నెరవేర్చే దిశగా పయనించాలని అన్నారు. అనంతరం రామక్రిష్ణ రెడ్డి ఆయన కుమార్తె శ్రేయారెడ్డి మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులలో తాము అక్కడ చదువుకున్నది వివరించి, మరెవరు అలా భాదపడకూడదని ఈ స్కూల్‌ని నిర్మించినట్లు తెలిపారు. శ్రేయరెడ్డి విద్యార్థులకు పాదరక్షలను పదవతరగతి విద్యార్థులకు పరిక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘీక శా ఉపాద్యాయుడు కెవివిఎస్ మూర్తి, తెలుగులోకి అనువదించిన ఒక వృద్దుడు సముద్రం అనే పుస్తకాన్ని భవన నిర్మాణ దాత రామక్రిష్ణరెడ్డిడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి వెంకట రమణారెడ్డి, సాత్విక్, విజయ్, ఉపాద్యాయులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేగా

మణుగూరు, జనవరి 01, మనం న్యూస్: మణుగూరు మండల లోని సమితిసింగారం గ్రామ పంచాయితీ పరిధిలోని బావి కూనవరంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. పార్టీలో చేరిన వారందరికి పినపాక నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రేగా కాంతారావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆమ్వానించారు. కంగాల నాగేశ్వరరావు, ఏనిక సమ్మయ్య , ఇర్ప రమేష్, తాపనిసాయికృష్ణ, పాయం నాని, చినసమ్మయ్య, వీరితో పాటు పలుకుటుంబాలు పార్టీ చేరారు. ఈ సందర్బంగా రేగా మాట్లాడుతూ పార్టీలో చేరన ప్రతి కార్యకర్తకు, నాయకులకు , కాంగ్రెస్ పార్టీ ఉల్లప్పుడు అండగా వుంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోశం నర్సింహరావు, సమితి సింగారం గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు రామడి రామిరెడ్డి, బిరుదరాజు వెంకటరాజు, రమణ, ఎంపీటీసీ సుజాత, అభిరామ్, రామారవు, బాబురావు, ప్రభుదాస్, శ్రీను, అప్పారావు, యాద గిరిగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

అనుమతి లేని బోటింగ్ ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలి : పూనెం కృష్ణ దొర

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పాపికొండల బోటింగ్ టూర్‌ని కొంతమంది ప్రభుత్వ అనుమతి లేని ఏజెంట్లు నిర్వహిస్తున్నారని, ఈ బోటింగ్ ఏజెంటుగా ప్రభుత్వం 5గురిని మాత్రమే నియమించిందని, ప్రభుత్వ ఏజెంట్ పూనెం కృష్ణ దొర అన్నారు. అలాగే అనుమతి లేకుండా 30మంది వరకు బోటింగ్ ఏజెంట్స్‌మని బోర్డులు పెట్టుకుని యాత్రికుల వద్ద అదిక రేట్లు వసూలు చేస్తూన్నారని, ఈ డూప్లికేట్ ఏజెంట్‌లు పాన్ షాపులు, లాడ్జీలు, టెల్స్ ముందర బారీగా పాపికొండలు బోటింగ్ టూర్ అని బోర్డు పెట్టుకుని వీరు యాత్రికుల వద్ద అదిక మొత్తంలో వసూలు చేస్తూన్నారు. ఒక్కో సందర్బంలో యాత్రికుల వద్ద 450రూ.ఉన్న బోటింగ్ టికెట్‌ను 1500రూ. వరకు వసూలు చేసిన సందర్భాలున్నాయని, మితిమీరిన టికెట్ల అమ్మకం వలన యాత్రికులకు సరైన వసతి, బోజన సదుపాయాలు కల్పించలేక యాజమాన్యం విఫలం అవుతుందని, బోట్లు కూడ యాత్రికుల రద్దీకి సరిపడనన్ని లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బోటింగ్ ప్రయాణం మరికొంత దూరం పెంచాలని, బోటింగ్‌లో వసతులు మెరుగుపరచాలని, యాత్రికుల వద్ద తీసుకున్న డబ్బులకు సరైన న్యాయం చేయాలని ఆయన న్నారు. 28.12.2017 నుండి బోటింగ్ రేట్లు పెరిగాయని పెద్దలకు 500రూ. పిల్లలకు 300రూ. భద్రాచ లం(పోచారం) నుండి రాజ మండ్రి వరకు 600రూ. నిర్ణయించడం జరిగిందని, లాడ్జీలలో యాత్రికుల పేర అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయని చాలా సార్లు అధికారులకు విన్నవించటం జరిగినాఅధికారులు అప్పటి వరకే చర్యలు తీసుకుని వదిలేయటం వలన భద్రాచలం పట్టణ పరువు పోతుందని తక్షణమే స్పందించి అనుమతి లేని బోటింగ్ ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


పూనెం కృష్ణ దొర

రక్ష ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు


వికలాంగులతో కేక్ కట్ చేసిన దృశ్యం

కొత్తగూడెం, జనవరి1, మనం న్యూస్ : స్దానిక వికలాంగ కాలనీలో సోమవారం రక్ష స్వఛ్చంద సంస్ద ఆధ్వర్యంలో వికలాంగులతో పాటు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా రక్ష స్వఛ్చంద సంస్ద అధ్యక్షుడు పులి రాబర్ట్ రామస్వామి మాట్లాడుతూ దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో వేడుకలు జరుపుకుంటారని పేద వారు అయిన వికలాంగుల జీవితాలలో సంతోషం చూడటం కోసమే దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించామన్నారు.

వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసిన టీఆర్ఎస్ నాయకులు


వృద్దాశ్రమంలో కేక్ కట్ చేసిన దృశ్యం

కొత్తగూడెం, జనవరి1, మనం న్యూస్ : పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం బాధ్యులు కొదమసింహం పాండురంగాచార్యులు, లక్కినేని సాయికృష్ణ, నేతృత్వంలో సోమవారం చాతకొండ జ్యోతి ఆశ్రమం, బూడిదగడ్డలోని స్నేహలత, సంధ్యలత కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. వృద్దులతో కేక్ కట్ చేయించి వారందరికీ స్వీట్స్, పండ్లు అందించారు. ఈ సంధర్భంగా కొదమ సింహం మాట్లాడుతూ వృద్దుల్ని ఆదరించటం అక్కున చేర్చుకోవటం తమ బాధ్యత అన్నారు. తమ వారి కోసం ఎంతో కష్టపడి తన జీవితాన్ని త్యాగం చేసిన వారు వృద్దులన్నారు. ఈ కార్యక్రమంలో కందుల సుధాకర్, పులి రాబర్ట్ రామస్వామి, ఇమ్రాన్, వసీమ్‌పాషా, గాంధీ, దేవీలాల్ మొదలగు వారు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతుంది

• వైరా డివిజన్ నాయకులు బాణోత్ లాల్‌సింగ్

జూలూరుపాడు, జనవరి 01: మనం న్యూస్: ఎన్నో ఉద్యమ పోరాటాలు, యువత ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నేడు నియంతృత్వ పోకడలతో కూడిన కుటుంబ పాలన సాగుతుందని సిపిఐ వైరా డివిజన్ నాయకులు బాణోత్ లాల్‌సింగ్ అన్నారు. సోమవారం జూలూరుపాడులో జరుగుతున్న సిపిఐ సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని పాలిస్తున్న టీఆర్ఎస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలన్నింటిని నెరవేర్చటంలో విఫలం చెందిందన్నారు. ఉదాహారణకు నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు, దళితులకు మూడెకరాల భూమి, రెండు పడక గదుల ఇండ్లు వీటిని అమలు చేయటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలలో కాంట్రాక్టర్ల అవినీతి రాజ్యం ఏలుతుందన్నారు. వీటి మూలంగా ప్రజలకు వరిగినది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,యల్లంకి మధు, చింతా స్వరాజ్యరావు, దేవినేని జనార్ధన్, గుడిమెట్ల సీతయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఎస్సీ సాధనసమితి మహాసభలు జయప్రదం చేయండి

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం తెలంగాణ రజక సంఘం అద్యక్షతన సోమవారం కరకట్ట వద్ద సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అత్తిలి ఆదినారాయణ మాట్లాడుతూ జనవరి 7వ తేదిన హైదారాబాదులో జరుగబోయే చాకలి ఎస్సీ సాధనసమితి మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ రజక సహాకార సంఘం, దమ్మక్క సహాకార సం ఘం అద్యక్ష కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఫెడరేషన్ రుణాలపై అలసత్వం వహిస్తుందన్నారు. జనవరిలో బిసి కార్పోరేషన్, ఫెడరేషన్ ద్వారా బ్యాంకుతో లింకు లేకుండా రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం కార్యదర్శి వెదుళ్ళ శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ రాజమండ్రి సన్యాసిరావు, సీనియర్ రజక సంఘం నాయకులు గుమ్మడి రామచంద్రరరావు, ఎల్లయ్య, దుర్గ,మంగతయారు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నూతనోత్సాహం...?

జూలూరుపాడు, జనవరి 02: మనం న్యూస్: చేదు జ్ఞాపకాలకు వీడ్కోల్ పలుకుతూ......కొత్త ఆశలకు స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టారు మండల వాసులు. ఈ ఏడాదైనా తమకు కలసిరావాలంటూ అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగత పలికారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో యువత నూతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జోరుగా కేక్‌లు కట్ చేశారు. పలురకాల కేక్‌లతో మండల కేంద్రంలోని బేకరీలు కళకళలాడాయి. అర్ధరాత్రి వేళ 02 గంటలకు ప్రజలంతా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంషలు తెలుపుకున్నారు. యువత అర్ధరాత్రి ద్విచక్రవాహానాలపై రోడ్లపై తిరుగుతూ ఒకరికొకరు శుభాకాంషలు తెలుపుకున్నారు. సొమవారం నూతన సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ప్రజలు దేవాలయాలకు, చర్చిలకు, మసీదులకు వెళ్లి పూజలు, ప్రార్ధనలు చేశారు.

ప్రభాకర్‌కు వెండి పాదుకలు బహూకరిస్తున్న కొదుమూరి గోపాల్



ములకలపల్లి, జనవరి 1 మనం న్యూస్ : ములకలపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో స్వామివారికి గ్రామానికి చెందిన ఓ భక్తుడు వెండి పాదుకలను బహుకరించారు. వివరాలిలా ఉన్నాయి. ములకలపల్లికి చెందిన కొదుమూరి గోపాల్ అనే భక్తుడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తన తండ్రి కొదుమూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్ధం రూ.25వేల విలువైన వెండి పాదుకలను బాబాకు కానుకగా ఇచ్చారు. ఈ వెండి పాదుకలను ఆలయ అధ్యక్షుడు ప్రభాకర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు గోపాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు బి.వేణు, చవ్వా నాగేశ్వరరావు, కొదుమూరి రమేష్, నాగేశ్వరరావు, నర్సింహారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది





కొత్తగూడెం, జనవరి 1, మనంన్యూస్: ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ పుట్టినరోజు వేడుకలు, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా పోలీస్ అధికారులు అందరు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ అధికారులతో పాటు వివిధ శాఖాల అధికారులు పాల్గొని ఎస్పీకి పుష్పగుచ్ఛాలు ఇచ్చి పుట్టి నరోజు, నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. వీరితో పాటుగా పట్టణంలోని స్ధానికులు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఎస్పీమాట్లాడుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకుం టునాని తెలిపారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినవారికి ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఎస్పీ సునిల్‌దత్, అడిషనల్ ఎస్పీ అపరేష న్స్ రవింధర్, కొత్తగూడెం డిఎస్పీ ఎస్ఎం అలీ, పాల్వంచ డిఎస్పీ శ్రీనివాసులు, ఇల్లం దు డిఎస్పీ ప్రకాశరావు, మణుగురు డిఎస్పీ సాయిబాబా, ఏఆర్‌డిఎస్పీ కుమారస్వామి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఎక్సైజ్ సుపరిండెంట్ నర్సింహారెడ్డి, ఎస్సైలు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 12 నుండి ముగ్గుల పోటీలు

మణుగూరు రూరల్ , జనవరి 1, మనం న్యూస్ : జనవరి 12 నుండి సంక్రాతి పండుగను పురస్కరించుకొని స్ధానిక శేషగిరినగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మధర్ ధెరిస్సా లయన్ యంగ్ యూత్ స్వచ్ఛంద సేవా సభ్యులు ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారందరికి బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. పోఠీలకు ఎంట్రీఫీజు లేదని, గెలుపొందిన విజేతలకు ఆకర్షనీయమైన బహుమతులు అందచేయన్నుట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు, యువతులకు లక్కి డ్రా ద్వారా ప్రత్యేక బహుమతులను భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులు తారా ప్రసాద్ ద్వారా అందచేయనున్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముగ్గుల పోటి కమిటి కన్వీనర్ భూక్యాప్రతాప్, గుగులోత్ దేవిలాల్ కోరారు.

నూతన సంవత్సర కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే



న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

కారేపల్లి, జనవరి 01, మనం న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా వైరా ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ కారేపల్లిలో సోమవారం న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళ్యాణలక్ష్మి చెక్ పంపిణీకి కారేపల్లి వచ్చి సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యేకు బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, వైస్ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, సర్పంచ్ మండెపూడి రాణి, ఎంపీటీసీ బోడా కృష్ణవేణి తహశీల్ధార్ తేళ్ల శ్రీనివాసరావు, ఆర్ఐ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్; నూతన సంవత్సర వేడుకలను కుటుంబంతో ఘనంగా జరుపుకోవాలని తన ఇద్దరు బిడ్డల ముందు కేక్ కట్ చెయ్యాలని కేక్ కొనటానికి ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఉల్లిబోయిన సత్యనారాయణ(27) సంవత్సరాలు లంకపల్లి నుంచి సత్తుపల్లి వైపుకు బైక్‌పై వస్తుండగా సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం సింగరేణి వై జంక్షన్ దగ్గర బైక్‌ను లారీ ఢీకోన్న ఘటనలో సత్యనారాయణ తలకు తీవ్ర గాయం కావడంతో హుటాహుటిన సత్తుపల్లి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు అక్కడ డాక్టర్లు సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినాడు మృతునికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు కొత్త సంవత్సరం మరికొన్ని గంటల్లో వస్తుంది ఇంట్లో అందరూ కలిసి సంతోషంగా ఉడాల్సిన సమయంలో ఇలా జరగటంతో కుటుంబంలో,గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి

కస్తూర్భాలో కొత్త మెనూ ప్రారంభం



కొత్తమెనూ ప్రకారం భోజనంలో ప్రజాప్రతినిధులు

కారేపల్లి, జనవరి 01 మనం న్యూస్: సర్వశిక్షాభియాన్ కస్తూర్బాగాంధీ విద్యాలయం, మోడల్‌స్కూల్, రెసిడెన్సీయల్‌స్కూల్స్, బాలిక వసతి గృహాల్లో సోమవారం నుండి కొత్త మెనూను అమలు చేయనుంది. కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కొత్తమెనూను సర్పంచ్ మండెపూడి రాణి, వైస్ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, ఎంపీటీసీ బోడా కృష్ణవేణి ప్రారంభించారు. ఈసంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ అమలు చేయటం ద్వారా విద్యార్ధులకు పౌష్టికాహారం అందించాలని వారు కోరారు. అంతకు ముందు న్యూఇయర్ వేడుకలనునిర్వహించారు. కేక్‌ను కట్ చేసివిద్యార్ధినులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఓ జాన్సీ సౌజన్య, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఝాన్సీ, నూర్జహాన్, సుమలత, కవిత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ మీసేవా నిర్వాహకుడు బహుదూర్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న బహదూర్

తల్లాడ, జనవరి 1మనం న్యూస్: తల్లాడ మీ సేవ నిర్వాహకులు బహదూర్ కు అవార్డు లభించింది. టీ వాలెట్ పై అవగాహనా , ఉత్తమ పనితీరు కనపరిచినందుకు ఈ అవార్డు లభించింది. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో అయన ఈ అవార్డు ను అందుకున్నారు. ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల తల్లాడ పుర ప్రముఖులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు తాళ్ళూరి దర్గయ్య, దాసరి శ్రీనివాసరావు, నారాయణ, రమణ, వేలాద్రి, ముస్తాఫా, నాగేశ్వర్ రావు, సీతయ్య, అనిల్, వీ వీ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేసారు

నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో

అందరి ఆశయాలు నేరవేరాలి

పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్



ఖమ్మం జనవరి 01, మనం న్యూస్; ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో అందరి ఆశయాలు నెరవేరాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమీషనర్ కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఉత్సహంగా ఈ వేడుకల్లో పాల్గొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారని అన్నారు. మీ కుంటుంబాలు ఆయురారోగ్యాలతో సకలసంపదలతో కలకాలం సంతోషంగా వుండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ అధికారులు, హోంగార్డులు ఆఫీసర్లు, మినిస్టీరియల్ స్టాఫ్,స్నేహితులు తొటి ఉద్యోగులు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నూతన సంవత్సరంలో మరిన్ని మంచి కార్యక్రమాల ద్వార ప్రజలకు సేవ చేయాలని అకాంక్షించారు.

శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరీయల్ పాఠశాల లో నూతన సంవత్స వేడుకల్లో సిపి పాల్గొని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సతీమణి పాఠశాల ఛైర్‌పర్సన్ జెబాఖానమ్‌లు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకు న్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపి కె.సురేష్ కుమార్, ఎసీపిలు గణేష్,రాజేష్,ప్రసన్నకుమార్, నరేష్‌రెడ్డి, ఈ శ్వరయ్య, రామనుజం, వెంకటేశ్వర్లు, విజయబాబు,సదానిరంజన్, సిఐలు విజయ్‌కుమార్, ఆంజనేయులు, రమేష్, రాజిరెడ్డి, తిరపతిరెడ్డి, నాగేంద్రచారి, శ్రీధర్, వెంకటనర్సయ్య, రమేష్,సాంబరాజు, మల్లయ్యస్వామి, అంజలి, కరుణకరల్,ఆర్ఐ నాగేశ్వరరావు, అక్తరునీసాబేగం,హనీప్, చలపితరావులు పాల్గొన్నారు.

ప్రగతి సాధిస్తున్న ప్రభుత్వ సంస్థలు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణీలో ఎమ్మెల్యే మదన్‌లాల్



చెక్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

కారేపల్లి: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రగతి పథంలో దూసుకవెళ్లతున్నాయని వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. సోమవారం కారేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్‌ల పంపిణి లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయటానికితీసుకుంటున్న చర్యలతో ప్రయివేటు సంస్థలు మూతపడనున్నాయన్నారు. ప్రభుత్వ అసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన డెలివరీలు, కుటుంబనియంత్రణ అపరేషన్లు నమ్మకాన్ని తెలియజేస్తున్నాయన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ఆర్ధిక అంతరాలను తగ్గుతున్నాయన్నారు. విద్య అవశ్యకతను గుర్తించి రాష్ట్రంలో 546 రెసిడెన్సియల్‌స్కూల్ ప్రారంభించారని ప్రతి విద్యార్ధికి రూ.1.25 లక్షలు ఖర్చు పెట్టటం జరుగుతుందన్నారు. రైతులు పంట పెట్టుబడితో అప్పులపాలు కాకుండా చేయటానికి భూ ప్రక్షాళన చేపట్టి ఎకరాకు రూ.8వేలు పెట్టుబడిఅందించే కార్యక్రమంలో ప్రారంభంకానుందన్నారు. వృద్ధాగాపోతున్న గోదావరి నీటిని మళ్లింపు ద్వారా సింగరేణి మండలంలో 18500 ఎకరాలు సస్యశ్యామలం కానుందన్నారు. నేటి నుండి 24 గంటల ఉచిత విద్యుత్‌తోరైతులు లబ్ధిచేకూరనుందన్నారు. ఏ రాష్ట్రం అమలుచేయని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తల్లిగర్భం ఉన్న దగ్గర నుండి వృద్దాప్యం, చనిపోయేవరకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామన్నారు. అభివృద్ధిలో కేంద్రంద్వారా అవార్డులు పొందుతుందన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్‌ల పంపిణీ

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్‌లను వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అందజేశారు. మండలంలో రూ.1.31 కోట్ల విలువైన 185 కళ్యాలక్ష్మి చెక్‌లు, నాల్గు షాదీ ముబారక్ చెక్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తేళ్ళ శ్రీనివాసరావు, జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, వైస్ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, సర్పంచ్‌లు మండెపూడి రాణి, బానోత్ బన్సీలాల్, దారావత్ భద్రునాయక్, దారావత్ మంగీలాల్, అంగోత్ మత్రు, ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీటీసీలు బోడా కృష్ణవేణి, గడ్డం వెంకటేశ్వర్లు రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ హన్మకొండ రమేష్, సంచ పాలిక సారయ్య, టీఆర్ఎస్ మండలఅధ్యక్షులు రావురి శ్రీనివాసరావు, నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, కొనకండ్ల సత్యానారాయణ, వాంకుడోత్ జగన్, గుగులోత్ కరణ్‌సింగ్, మండెపూడి సత్యానారాయణ, జవ్వాజి శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, ఆదెర్ల రాములు, బుడిగ ప్రభాకర్, పెద్దబోయిన సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 60 కుటుంబాలు చేరిక

కండువా కప్పి ఆహ్వానించిన సంభాని



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో సంభాని

వేంసూరు జనవరి 1, మనం న్యూస్ : మండలంలోని పలు కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. జయలక్ష్మీపురంలో మామూనూరు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్‌సి కాలనీలో 30 కుటుంబాలు, కొండెగట్లలో ఎస్‌సి కాలనీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. అనంతరం లక్ష్మారెడ్డి, పురం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో కల్లూరుగూడెంలో పది కుటుంబాలకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలతో సంభాని వేంసూరు పార్టీకార్యాలయానికి చేరుకున్నారు. 60 కుటుంబాలు చేరికతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం కనిపించింది. అనంతరం వేంసూరు కార్యాలయాన్ని సంభాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలుపు దిశకు పయనించేలా చేసేది నాయకులు కాదని, పార్టీ కార్యకర్తలేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బూత్ స్థాయి నుంచి గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలన్నారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకోటయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో సాయిసుమ కూరగాలయ మార్కెట్ రావిలాల వెంకటనారాయణ, షేక్ బోలే, మండల అధ్యక్షులు నాగులమీరా, కోట మర్తి సురేష్, ముద్దం సత్యనారాయణ, రాజు గూడెం, గ్రామ ఎస్‌సి సెల్ అధ్యక్షులు రావూరి ముత్తయ్య, భరణిపాడు మందపాటి చిన్న మాధవరెడ్డి దంపతులు, మారగాని పుల్లయ్య, సింగ పోగు రాజేష్, రావుల పుల్లారావు, తాతా రెడ్డి, అయ్యదేవర వాసుదేవరావు, షేక్ గాలీబ్, మల్లెల్లి చెన్నారావు, గణపశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గమ్యం ముందర ఘోరం



అశ్వారావుపేట రూరల్, జనవరి1, మనం న్యూస్ : విహార యాత్ర విషాదాన్ని మిగిల్చింది. కామారెడ్డి జిల్లా నుంచి బాన్సువాడ రేణుక వృత్తి విద్యా కళాశాలకు చెందిన విద్యార్థులు విహారయాత్ర కోసం ఓ ప్రైవేటు బస్సు, తుఫాను వాహనాల ద్వారా తెలుగు రాష్ట్రాలలోని వేరు వేరు ప్రాంతాలకు విహారయాత్రను చేపట్టారు. దీనిలో భాగంగా సోమవారం భద్రాచలం రామయ్యను దర్శించుకునేందుకు వస్తున్నారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టి పట్టుమని 10గంటలు కూడా కాక ముందే ప్రమాద రూపంలో విద్యార్థి మృత్యువాత పడ్డాడు. అంత వరకు కేరింతలతో రెత్తిన బస్సు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందటంతో రోదనలతో మిన్నంటింది. విజయవాడ, అన్నవరం, కాకినాడ, వైజాగ్ ప్రాంతాలకు వెళ్ళిన విద్యార్థులు భద్రాచలం చేరుకునే సమయంలో అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి గ్రామ సమీపంలో ముత్యాలమ్మ ఆలయం దగ్గర స్నానాలు చేద్దామని ఆగారు. రహదారి పై బస్సు ఉండగా వాహనం గుడి ముందు వెళ్ళింది. వాహనంలో ఉన్న యువకుడు వాహనం పై ఉన్న బ్యాగును తీద్దామని వాహనం ఎక్కాడు. ఆ ప్రదేశంలో వినాయకపురం నుంచి ఊట్లపల్లికి విద్యుత్ సరఫరా చేసే 11కెవి వైర్లు ఉన్నాయి. ఈ వైర్లు తక్కువ ఎత్తులో ఉండటం గమనించని సందీప్‌కు విద్యుత్ వైర్లు తగిలాయి. దీంతో వాహనానికి విద్యుత్ ప్రసారం అవ్వటంతో విద్యుదఘాతానికి గురైయ్యారు. దీంతో తీవ్ర గాయాలపాలైన సందీప్, సతీష్‌ను అశ్వారావుపేటలోని వైద్యశాలకు తరలించారు. తీవ్ర గాయాలైన సందీప్(18) చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. తీవ్ర గాయాలైన సతీష్‌ను మెరుగైన వెద్యం కోసం హైదరాబాద్ తరలించారు. మృతుడు సందీప్, గాయాలపాలైన సతీష్ చిన్ననాటి నుంచి ప్రాణ స్నేహితులు కావడం విశేషం. వీరు 1వతరగతి నుంచే కలిసి చదువుకున్నారు. అంతసేపూ తమతో ఆటపాటలతో గడుపుతూ ఒకరు మృతి చెంది మరొకరు తీవ్ర గాయాల పాలవ్వడంతో తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆందోళనకు గురైన విద్యార్థులు బస్సులోంచి బయటకు రావడానికి కూడా భయపడ్డారు. వీరి మిత్రుడైన సాయి అనే విద్యార్థి రోదిస్తున్న తీరు అందరిని కంటతడి పెట్టించింది. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వల్లనే పలువురు ఆరోపిస్తున్నారు. తీగలు కిందకు వేలాడుతున్న పట్టించుకోకపోవడం వల్లనే ఓ విద్యార్థి మరణించాడని వారు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

రిజర్వేషన్ కేసు తెల్చాలని పోస్టు కార్డు ఉద్యమం



కారేపల్లి: గిరిజన తెగల జాబితా నుండి ంబాడాలను తొలగించాలని హైకోర్టులో వేసిన కేసును త్వరతిగతిని పరిష్కరించాలనికోరుతూ ఆదివాసి సంక్షేమపరిషత్ ఆద్వర్యంలో సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టు కార్డులను పంపనున్నట్లు సంఘం జిల్లా నాయకులు వట్టం నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం అప్పాయిగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1976 నుండి లంబాడాలు అక్రమంగా విద్యా, ఉద్యోగ, ఉపాధీ, అస్థి హక్కులను పొందుతూ ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించి 2011 లో హైకోర్టులో కేసు వేశామని దానిని త్వరితగతిన పరిష్కారించాలని కోరూతూ పోస్టు కార్డు ఉద్యమం చేపట్టుతున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పులసం భద్రయ్య, కుంజా వెంకటేశ్వర్లు, సంపత్, వట్టం సూర్యం, పులసం లక్ష్మయ్య, నాలి రాములు,ఎట్టి సునిల్, సంజయ్‌బాబు,వట్టం సత్యం, రామారావు, ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.

2018కి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు

2017కు వీడ్కోలు...
మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబరాలు
కేరింతలతో యువతీ యువకుల హల్‌చల్
పార్టీలు, డ్యాన్సులు, కేక్ కటింగులు
ప్రార్ధనలతో కిక్కిరిసిన చర్చిలు
వేడుకల్లో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య











టేకులపల్లి, జనవరి1, మనంన్యూస్; అర్ధరాత్రి 12 గంటలకు 2018 సంవత్సరం ప్రవేశిస్తుండగా ఒక్కసారిగా ఉప్పొంగిన ఉత్సాహం యువత కేరింతలు, కేకులు కట్ చేసి హ్యాపి న్యూఇయర్ అంటూ స్వాగతాలతో రెత్తియి. పాటలకు అనుగుణంగా చిందులు. అప్రమత్తంగా పోలిసులు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా ముందు జాగ్రత్త చర్యలు. సందడిగా, సౌరంభంగా కొత్త సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

ఉత్సాహంగా...

కొత్త సంవత్సరం ప్రవేశిస్తుంగా యువతీ యువకుల్లో ఉత్సహం ఉప్పొంగింది. రాత్రి 10 గంటలకే మిత్ర బృందాలన్ని ముందుగా నిర్ధేశించిన ప్రాంతాలకు చేరుకోని నూ ఇయర్ వేడుకల్లో పాలుపంచుకున్నారు. మందు, విందులతో జల్సాలు చేశారు.

యువత కేరింతలు...

కొత్త సంవత్సరం ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు యువకులు కేరింతలతో రోడ్లమీద దూసుకుపోయారు. హ్యాపిన్యూఇయర్ అంటు బైకులపై కేరింతలు కోట్టారు. వీరి దూకుడును కట్టడి చేయడానికి అడుగడుగునా పోలిసులు మోహరించారు. ముఖ్య కూడళ్ళలో కొత్త సంవత్సరం ప్రారంభానికి ఆరు గంటల ముందే చేరిన పోలిసుల బృందాలు మద్యం తాగి ఎవరూ వాహనాలు నడపకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారులపై తనిఖీలు నిర్వహించారు.

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా వివిధ పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి నూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జడ్పిటిసి సభ్యులు లక్కినేని సురేందర్‌రావు, ఎంపిపి భూక్య లక్ష్మి కేక్‌కట్ చేసి కార్యకర్తలకు శుభాంకాక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో బానోతు హరిప్రియా, భూక్య దళ్‌సింగ్, బండ్ల శ్రీను కేక్ కట్ చేసి న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు.

కేక్‌కట్ చేసిన సిఐ దోమల రమేష్

నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా బోడు సెంటర్‌లో టేకులపల్లి సిఐ దోమల రమేష్ కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ గటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాక్షించి ప్రజలుకు అన్ని రకాల రక్షణ కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడు సెంటర్ షావు యజమానులు గజ్జల రామశేఖర్, గూడిపూడి మోహన్‌రావు, ఉదయ్, శ్రీకాంత్, చిన్నారులు తదితరులు ఉన్నారు.

చర్చీలో ప్రార్ధనలు...

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండలంలోని చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. మండలంలోని టేకులపల్లి, సులానగర్, బోడు, బర్లగూడెం, పెట్రాంచిలక తదితర చర్చీలలో పెద్ద ఎత్తున క్రైస్తవులు చేరుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్‌లు కట్ చేశారు.

కీటకీటలాడుతున్న బేకరీలు..

2017 సంవత్సరాన్ని వీడ్కోలు చెబుతూ 2018 సంవత్సారానికి స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం నుంచే మండలంలో పలు బేకరీలు, కోనుగోలుదారులతో కిటకిటలాడాయి. మండలంలో పలు షాపులు విద్యుత్‌కాంతులతో సుందరంగా అలంకరించారు. బేకరీలలో పలు ఆఫర్లు ప్రకటించాయి. అర్ధరాత్రి యువకులు కేరింతులు కోడుతూ కేక్ కట్ చేసి పంచుకున్నారు.

పోలీసులు నా భర్తను దారుణంగా కొట్టారు

- **మహిళ అని కూడ చూడకుండా దుర్బషలాడారు**
- **విలేకర్లతో గోడు చెప్పుకున్న బాదితురాలు**

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: పోలీసులు పట్టణంలోని వ్యక్తిని దారుణంగా హింసించిన సంఘటన ఆదివారం భద్రాచలంలో చోటు చేసుకుంది. బాదితురాలుమ పట్టణంలోని టిఎస్‌టూరిజంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె మాట్లాడుతూ తన భర్త అయిన రామక్రిష్ణ తాను నూతన సంవత్సర వేడుకలలో భాగంగా పట్టణంలో ముదిరాజ్ బజార్‌లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ముగించుకుని నా భర్త ఇంటికి వచ్చాడు. కొంచెం సేపటికి ఇంట్లో ఉన్న నా భర్తను కానిస్టేబుల్ వచ్చి ఎస్సై గారు రమ్మన్నారని పిలవటం జరిగిందని భవాని తెలిపింది. తన భర్త తర్వాత వస్తానని చెప్పడంతో వెను వెంటనే దుర్భషలాడుతూ కొట్టుకుంటూ ఈడ్చుకుని తీసుకు వెళ్ళారని రామక్రిష్ణ భార్య తెలిపింది. తన భర్త అంబులెన్స్ నడుపుకుంటు జీవనం సాగిస్తున్నారన్నారు. గతంలో ఒక వ్యక్తి అంబులెన్స్ మాట్లాడుకుని డబ్బులు ఇవ్వకుండా తన భర్తను మోసం చేశారని, నా భర్త నేరుగా ఎఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పటికే పలు మార్లు ఎఎస్పీకి ఫిర్యాదు చేస్తావ నీ సంగతి చూస్తాను అని నా భర్త ఎన్నో సార్లు బాదపడటం జరిగిందన్నారు. నా భర్తను అమానుషంగా కొట్టి తీసుకు వెళ్తుంటే అడ్డు పడ్డా మహిళ అని చూడకుండా చెంపమీద కొట్టారని విలేకరులకు తన గోడు విన్నవించుకుంది. తన చేతిలో 4నెలల బాబు ఉన్నాడని ఆ బాబు కూడ క్రింద పడ్డాడని తెలిపింది. వెంటనే తన తల్లి బంధువులు కలిసి స్థానిక ప్రవేట్ హస్పిటల్‌లో చేర్పించారన్నారు. కేవలం తన భర్త రామక్రిష్ణ పై ఎస్సై కక్ష్య పెట్టుకుని చిత్రహింసలకు గురిచేయడం జరిగిందన్నారు. తన భర్తకు న్యాయం జరగాలని, వేదింపులకు గురిచేసిన ఎస్సై కానిస్టేబుల్‌ను కఠినంగా శిక్షించాలని తన గోడును వెళ్ళబుచ్చుకుంది.

పాయం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

• ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



కేక్‌కట్ చేస్తున్న పాయం

మణుగూరు, జనవరి 1, మనం న్యూస్ : పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లకు స్థానిక డీఎస్పీ రాయిళ్ల సాయిబాబ పోలీస్‌శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలను పుష్పగుచ్ఛాన్ని అందచేసి తెలియచేసారు. అలాగే జెన్కో అధికారుల బృందం పాయం నివాసంలో కలసి న్యూయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెలే మాట్లాడుతూ 2018 సంవత్సరంలో నియోజక వర్గ ప్రజలు, అధికారులు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధిలో నియోజక వర్గం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సీఐలు కొలని మొగిలి, జే.జైపాల్‌రెడ్డి, అల్లం నరేందర్, సబ్‌డివిజన్ ఎస్సై లు, భద్రాద్రి పవర్‌ప్లాంట్ సీఈ బాలరాజు, వారి సిబ్బంది పాల్గొన్నారు. మణుగూరు, జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో 2018 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాకర్తల సమక్షంలో కేక్‌కట్‌చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కొత్త సంవత్సరం అందరికీ శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు టీఆర్ఎస్ మండల , పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, వలసాల వెంకటరామారావు, ఎఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, కార్యదర్శులు, పెద్ది నాగకృష్ణ, మాదాడి రాజేష్, ఎఎంసీ డైరెక్టర్లు కుంజా నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, సమన్వయ సమితి అధ్యక్షులు దొబ్బల వెంకటప్పయ్య, కుర్రి నాగేశ్వరరావు, మేడా నిగేశ్వరరావు, జోగా సారయ్య పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ ఆర్ సాయిబాబ

అంతరాలు లేని సమాజం రావాలి

తల్లాడ జనవరి 01 మనం న్యూస్: కల్మషం లేని మనుషుల్ని స్వార్థం ఎరుగని స్నేహితుల్ని అందమైన అనుభంధాన్ని అంతరాలు లేని సమాజాన్ని ఈ నూతన సంవత్సరం తీసుకు రావాలని ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజా ఆకాంక్షించారు. అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య, నీడ దాసరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్ సోమవారం హైద్రాబాద్‌లోని తమ్మారెడ్డి భరద్వాజ స్టూడియోలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావుతో కలిసి తమ్మారెడ్డి భరద్వాజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసరి కుటుంబంపై ఉన్న ప్రేమ, అభిమానంతో దాసరి పద్మస్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఏర్పాటుచేసి బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తూ సమాజం పట్ల తనదైన భాద్యతను నిర్వర్తిస్తున్న సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్ అభినందనీయుడని ఆయన కొనియాడారు. ప్రముఖ దర్శకులు రేలంగి మాట్లాడుతూ నేటి సమాజంలో సేవా భావం తగ్గుతున్న తరుణంలో సమాఖ్య సభ్యులు చాలా గొప్ప మనుసుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ విశ్లేషకులు కత్తి మహేష్, ప్రముఖ దర్శకుడు వియన్ ఆదిత్య, సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, ఉపాద్యాక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి తిగుళ్ల నరసింహరావు, తోట కృష్ణారావు, స్వర్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సినీ ప్రముఖులు

ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దుతాం



విద్యార్థినికి కిట్ అందచేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : ఆరోగ్య వంతమైన తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు అభివృద్ధి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా పంచాయతీ పరిధిలో గల కస్తూరిబా విద్యాలయం విద్యార్థులకు మంత్రి ఆరోగ్య పరిరక్షణ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఆడపిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, విద్యాశాఖ డైరెక్టర్ కిషన్ సంయుక్తంగా రూపొందించిన ఆరోగ్య పరిరక్షణ కిట్‌ను ముఖ్యమంత్రి ఆమోదించారని అన్నారు. ఎంత ఖర్చయినా వెనుకాడకుండా తల్లిపిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థుల కోసం ఒక్కొక్కరికి ఏడాదికి లక్షా పది వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. చాలీచాలని కాస్మొటిక్స్ ఇ వ్వడం వల్ల ఉపయోగం లేదని భావించి కొత్తగా ఆరోగ్య పరిరక్షణ కిట్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. దోమలు రాకుండా మస్కిటో కాయిల్స్‌నూ కిట్‌లో పొందుపరిచారని అన్నారు. మంచిగా చదువుకుని అందరూ వృద్ధిలోకి రావాలని అన్నారు. విద్యార్థినులు తమ ఇంటి వద్ద ఉన్న వారు కూడా ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. మెనూ తప్పకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు వెనుకబాటుతనం పోగొట్టడానికి అవసరమైన టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. కలెక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కస్తూరిబా విద్యార్థుల మెనూలో కూడా మార్పులు చేశామన్నారు. ప్రతి నెల మెడికల్ క్యాంపులతో పాటు పౌష్టికాహారాన్ని అంద చేస్తున్నామన్నారు. ఆరోగ్య పరిరక్షణ కిట్‌లను ప్రతి ఒక్క విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెనుబడిన విద్యార్థుల సంఖ్య నియోజకవర్గానికి 450 మంది ఉన్నారని అన్నారు. వీరిలో 250 మంది విద్యార్థినులే అన్నారు. డే స్కాలర్‌గా ఉన్న బాలిలకు ఉదయం, సాయంత్రం వారి దగ్గరలోని కెజిబివి పాఠశాలలో ప్రత్యేక బోధనలు ఉంటాయన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ తెలంగాణోని మహిళలంతా మంచిగా జీవించాలన్నదే ముఖ్య మంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

హరిబాబును అభినందించిన ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ జనవరి 01 మనం న్యూస్: మండలంలోని పినపాక, కుర్నవల్లి చర్చిలలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన ఐఆర్‌స్‌కు సెలెక్ట్ అయి ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చిన హరిబాబును సోమవారం అభినందించి కేక్ తినపించారు. పినపాకలోని సెవెన్త్‌డే చర్చి క్రీస్తు సంఘం చర్చిలోని వేడకలకు ముఖ్య అతిదిగా హాజరయ్యి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుర్నవల్లి గ్రామంలో బోర్‌ను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దూపాటి భద్రరాజు,కాంపాటి జమలయ్య,తాళ్లూరి నరసింహరావు,అన్నెం కోటిరెడ్డి, ఉప్పెర్లరామారావు, గ్రామ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, టి.ఎన్.ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుమంత్, కేతినేని హరిష్ తదితరులు పాల్గోన్నారు.

15వ ప్రత్యేక పోలీసు పటాలంలో నూతన సంవత్సర వేడుకలు

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్;సోమవారం గంగారం ప్రత్యేక పోలీసు 15వ పటాలములో ఘనంగా నూతన సంవవ్సర వేడుకలను పటాలము సహాయ ధళాదిపతి అనీల్‌కుమార్ నాయక్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా వచ్చిన పటాలము సహయ ధళాదిపతి అనీల్‌కుమార్ నాయక్ కేక్ కట్ చేసి,సిబ్బందికి పటాలము ఇతర అధికారులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పినారు చేదు జ్ఞాపకాలు చేదు అలవాట్లను మరవడం ద్వారా కొత్త సంవత్సరంలో నూతన ఉత్తేజంతో క్రమ శిక్షణతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమానికి సహయ ధళాదిపతి పి.వి.నరసింహస్వామి, ఆర్‌ఐలు సిహెచ్ పాపారావు, ఎస్.వేంకటేశ్వర్లు, రవింధర్, ఆర్ఎస్ఐలు, పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గోన్నారు.